నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం 4 ఏప్రిల్ 2023

మొదటి రోజు ప్రశాంతంగా పది పరీక్షలు



నవ తెలంగాణ రాయపోల్

పదో తరగతి పరీక్షల రాయపోల్ మండల పరిధిలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాయపోల్, బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో మొదటిరోజు విద్యార్థులు పరీక్షలు రాశారని విద్యాశాఖ అధికారి నరసమ్మ తెలిపారు. రాయపోల్ మండలంలోని అనాజీపూర్18, రాయపోల్ పరీక్ష కేంద్రంలో 213 మంది విద్యార్థులు బేగంపేట పరీక్ష కేంద్రంలో 187 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు తెలిపారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద మంచినీటి సౌకర్యం, ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష సమయం ఉదయం 9: 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12:15 నిమిషాల వరకు ఉంటుందన్నారు. ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని తెలిపారు. పదో తరగతి పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలియజేశారు.

పదో శతాబ్దపు చాళుక్య శాసనం గుర్తింపు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దేవక్కపల్లి హనుమాన్ దేవాలయంలో పదవ శతాబ్దపు చాళుక్య శాసనాన్ని గుర్తించినట్టు సోమవారం కొత్త తెలంగాణ చరిత్ర బృంద యువ పరిశోధకుడు కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. పరిశోధకుడు శాసనం వివరాలు వెల్లడించారు. రెండువైపులా చెక్కబడి ఉన్న ఈ శాసనం చాళుక్యుల 10వ శతాబ్దపు కాలం నాటిదని తెలిపారు. శాసనం పై భాగాన శివలింగాన్ని చెక్కడం వల్ల గ్రామస్తులు శివలింగంగా భావించి పూజలు చేస్తుండడంతో శాసనంపై నూనె, పసుపు, కుంకుమ వేయడంలో శాసనంలోని అక్షరాలు చెదిరిపోయాయని తెలిపారు. ఆ కాలం నాటి రాజు చేసిన దానం వివరాలు లభించలేదని తెలిపారు. శాసన శక సం,లు 993 రౌద్రి సం, ఆషాడ మాసం క్రీ.శ.1071 జూన్ 30 గురువారం రోజు దానం చేసినట్లు శాసనం చెబుతున్నదని రాజు, రాజవంశం ఈ పంక్తులలో లభించలేదని తెలిపారు.

రేబర్తి సొసైటీపై వచ్చిన ఆరోపణలో వాస్తవం లేదు



నవతెలంగాణ-మద్దూరు

రేబర్తి సొసైటీలో ఇటీవల నిధుల దుర్వినియోగం జరిగినట్లు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని సొసైటీ డైరెక్టర్ నారోజు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మద్దూరు మండల కేంద్రంలోని క్యాష్ కౌంటర్ లో పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డైరెక్టర్ నారోజు శ్రీనివాస్ మాట్లాడుతూ మార్చి 27న సొసైటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి సంవత్సరం కాలంలో సొసైటీ ఆదాయ వ్యయాలపై చర్చించినట్లు తెలిపారు. సమావేశంలో సొసైటీ సీఈఓ లెక్కలు చూపించే క్రమంలో కొంతమంది డైరెక్టర్లు తమ వ్యక్తిగత పనులపై సమావేశం నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. మార్చి 29న సమావేశానికి పూర్తిగా సభ్యులు రాకపోవడంతో పాలకవర్గ సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేసుకొని సొసైటీ ఆదాయ వ్యయాలపై లెక్కలు చూసినట్లు తెలిపారు. సొసైటీలో ఎలాంటి అవినీతి జరగలేదని నిర్ధారించినట్లు తెలిపారు, సొసైటీపై నిరాధారణమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇరి రాజిరెడ్డి, సీఈఓ బోయిని శ్రీధర్, డైరెక్టర్లు కాటం బాలయ్య, కొండ అంజయ్య, ఉట్కూరి మల్లేశం, నాలుసాని మోహన్ రెడ్డి, భూక్య జగన్, దేవునూరి దేవదాసు, దాసారం శోభ కనకయ్య, సిబ్బంది ఉపేందర్, విజేందర్ పాల్గొన్నారు.

బైక్‌ను ఢీ కొట్టిన లారీ: వ్యక్తి మృతి

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

బైక్‌ను లారీ ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం రేగోడు మండలం లింగంపల్లి రహదారిపై చోటు చేసుకుంది. ఇన్చార్జి ఎస్ఐ బాలరాజ్, ఏఎస్ఐ మల్లయ్య తెలిపిన వివరాలు ప్రకారం... మల్కాపురం గ్రామానికి చెందిన నాగరాజు(33) గజ్వాడ సబ్ స్టేషన్లో ఆపరేటుగా విధులు నిర్వహిస్తున్నాడు. విధులు నిర్వహించుకుని ఉదయం ఇంటికి వస్తున్న క్రమంలో వెనుక ఉన్న లారీ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న నాగరాజుకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే అతన్ని 108లో నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే నాగరాజు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని తండ్రి జనార్ధన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తికి మూడు నెలల జైలు శిక్ష

నవతెలంగాణ - ఝరాసంగం

అక్రమంగా భూమిలోకి ప్రవేశించి పంటను దున్ని నష్టపరిచిన వ్యక్తికి కోర్టు మూడు నెలల జైలు శిక్షతో పాటు జరిమానా విధించిన ఘటన ఝరా సంగం మండలం లో చోటుచేసుకుంది. ఝరాసంగం ఎస్ఐ రాజేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. 2017 జూన్ 6న మునిపల్లి మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి ఝరాసంగం మండలం ప్యాలవరం గ్రామానికి చెందిన పట్లోల వీరన్న గ్రామ శివారులో గల వ్యవసాయ పొలంలోకి అక్రమంగా ప్రవేశించి పంటను దున్ని నష్టపరిచినందుకుగాను ఝరాసంగం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో నాటి ఎస్ఐ లవకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి న్యాయస్థానంలో ఛార్జ్ సీటు దాఖలు చేశారు. జహీరాబాద్ సివిల్ కోర్టు జడ్జ్ అనూష కేసు పూర్వపరాలు పరిశీలించి సోమవారం నేరస్తుడికి మూడు నెలల జైలు శిక్ష రూ.వెయ్యి జరిమానా విధించినట్లు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో ఏఎన్ఎం మృతి

జోగిపేట వద్ద బోల్తాపడిన ఆటో



నవతెలంగాణ జోగిపేట

రోడ్డు ప్రమాదంలో ఏఎన్ఎం మృతి చెందిన సంఘటన జోగిపేట పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఝరా సంఘం మండలంలోని ప్యారారం గ్రామానికి చెందిన ఎ.కమల(45) అందోలు మండలం తాలెల్మ పీహెచ్‌సీ పరిధిలోని అల్మాయిపేట సబ్ సెంటర్‌లో ఏఎన్ఎంగా పనిచేస్తున్నారు. సోమవారం తాలెల్మ పీహెచ్‌సీ కేంద్రంలో నిర్వహించిన సీపీఆర్ ట్రైనింగ్‌కు హాజరై, తిరిగి జోగిపేటకు ఆటోలో వస్తున్నారు. ప్రమాదవశాత్తు జోగిపేటలోని బెల్లంగౌని సమీపంలో ఆటో బోల్తా పడింది. ఆమెకు తీవ్ర గాయాలు కాగా జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. ఆమెకు చికిత్స చేస్తుండగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. వట్‌పల్లికి చెందిన శివ శంకర్ అనే వ్యక్తికి కాలు విరగడంతో అతనిని సంగారెడ్డికి తరలించారు. మిగతా ప్రయాణీకులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

50

ప్రశ్నిస్తున్నందుకే నాపై తప్పుడు ఆరోపణలు

జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్



నవతెలంగాణ కొమురవెల్లి

ఆలయం వద్ద జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకే నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్ తెలిపారు. తాను డబ్బులు డిమాండ్ చేసినట్టు ఫోన్ రికార్డులను సృష్టించారని ఆరోపించారు. తనమీద అసత్య ఆరోపణలు చేస్తున్నారని వాపోయారు. కొమురవెల్లి మల్లన్న ఆలయ చైర్మన్ గీస బిక్షపతి, డైరెక్టర్ రఘువీరారెడ్డి చేస్తున్న అవినీతిని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్నందుకే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తనపై ఎన్ని ఆరోపణలు చేసి, కేసులు పెట్టినా భయపడనని తెలిపారు. ఆలయంలో జరుగుతున్న అవినీతిని, అక్రమాలను ఆధారాలతో బయట పెడతానని తెలిపారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంతి జీవన్ పాటిల్









నవ తెలంగాణ-మెదక్‌డెస్క్

కంటివెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జవన్ పాటిల్ అన్నారు. సోమవారం కొండపాక మండలం కుడారం గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ శిబిరానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ కందూరి కనకవ్వ ఐలయ్యకు తెలియజేశారు. మెడికల్ అధికారి ప్రతి ఒక్కరు జాగ్రత్తగా పరీక్షలు జరిపి రీడింగ్ లేదా ప్రిస్క్రిప్షన్ అద్దాలు అందించాలన్నారు. ఇప్పటివరకు అందించిన ప్రిస్క్రిప్షన్ అద్దాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ సిబ్బందికి భోజన వసతి కల్పించాలని సర్పంచ్ కి తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ దంపతులు కలెక్టర్కు శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. కలెక్టర్ వెంట డిఎంహెచ్ఓ డాక్టర్ కాశీనాథ్, గడా ప్రత్యేక అధికారి ముత్యం రెడ్డి, డిప్యూటీ డిహెచ్ఓ, ఎంపీడీవో, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

బస్తీ దవాఖానను పరిశీలించిన కలెక్టర్

నవ తెలంగాణ - సిద్దిపేట : పట్టణంలోని 16వ వార్డు ఇందిరమ్మ కాలనీలో గల బస్తీ దవాఖానను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ సోమవారం పరిశీలించి, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి డాక్టర్, మెడికల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ కేంద్రంలో ప్రతి మహిళ ఈ సదవకాశాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ సిబ్బందికి సూచించారు. ఆన్‌లైన్ ఎంట్రీ జాగ్రత్తగా చేయ్యాలన్నారు. ముందుగా ఆరోగ్య మహిళ రికార్డు బుక్ లో మహిళల వివరాలను ఎంట్రి చెయ్యాలనీ, అనంతరం పరీక్షలు నిర్వహించిన తర్వాత ఆరోగ్య విషయాలు రికార్డు బుక్ లో పొందు పరచాలన్నారు. ఈ బుక్ చాలా ముఖ్యమైనదనీ, ఒకవేళ మెరుగైన వైద్యం కోసం దగ్గరలో గల ప్రభుత్వ ఆసుపత్రిలోని జిజిఎచ్ సెంటర్ కి పంపించాలనీ, వచ్చిన ప్రతి మహిళా పేషెంట్ కు క్వాలిటీతో కూడిన వైద్యం అందించినప్పుడే ఈ ఆరోగ్య మహిళా కేంద్రానికి మంచి గుర్తింపు లభిస్తుందని సిబ్బందితో తెలిపారు. మెడిసిన్ గది చూశారు. అందులో ఆరోగ్య మహిళా కేంద్రం మందులను సవరేట్గా పెట్టాలని సూచించారు. కేంద్రానికి సంబందించిన రికార్డులను తప్పనిసరి గా మెయింటైన్ చెయ్యాలన్నారు. పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆరోగ్య మహిళ కేంద్ర జిజిఎచ్ సెంటర్ ను సందర్శించారు. రికార్డు బుక్ తో వచ్చిన మహిళలను ఎలా రిసివ్ చేసుకుంటారు, ఆన్లైన్ లో ఎక్కడి పిఎచ్ సి నుండి మహిళ వచ్చింది వారికి ఎలాంటి సేవలు అందింస్తున్నారు అని కలెక్టర్ అడగ్గా ముందుగా బుక్ లో వివరాలను తీసుకోని వెంటనే ఓపి కి పంపిస్తామన్నారు. ఒక వేళ జిజిఎచ్ కి పంపించిన మహిళలు రాకపోతే అక్కడి పిఎచ్ సి అధికారులకు తప్పనిసరిగా మహిళ జిజిఎచ్ సెంటర్ కి రావాలని సమాచారం అందించాలన్నారు. పట్టణంలోని కప్పలగుంట, మచ్చ వాయు కుంట చెరువులలో క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ రెండు చెరువులకు సంబంధిత చెరువు శిఖం ప్రాంతాన్ని ఇరిగేషన్ , సర్వే అధికారులు ఎఫ్టిఎల్ చెసి చెరువు చుట్టూ హద్దులు, ఇనుప ఫెన్సింగ్ వేయాలన్నారు. చెరువులో అక్రమంగా నిర్మాణాలు చెపడితె తొలగించాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు. సుందరీకణలో భాగంగా చెరువు కట్ట వెడల్పు చేసి వాకింగ్ ట్రాక్, పక్కన గ్రీనరితో చెట్లు, రోడ్డు నుండి వచ్చే మార్గంలో కమాన్ నిర్మించాలని, 2 వీలర్ కి మాత్రమే పార్కింగ్, కొంత ప్రదేశంలో పార్క్ డెవలప్ చేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఎంతో అవసరమని, అధికారులకు సహకరించి మీ చెరువులను అందంగా తిర్చి దిద్దుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎమ్ఎచ్ఓ కాశీనాథ్, మాజి మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, ఈఈ విరప్రతాప్, ఇరిగేషన్ అధికారులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-మర్కుక్: సమీకృత భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సూచించారు. సోమవారం మండల కేంద్రమైన మర్కుక్‌లో కంటి వెలుగు శిబిరాన్ని, నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనం, సమీకృత కార్యాలయం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2 నెలలలోపు సమీకృత కార్యాలయం పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు మర్కుక్ మండల కేంద్రంలోని ఆసుపత్రిని సందర్శించి రోగులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కాశినాథ్, గడ ముత్యం రెడ్డి, గ్రామ సర్పంచ్ భాస్కర్, ఎంపీపీ పాండు గౌడ్, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్, ఎంపివో రాజలింగం, పీఆర్డీఈ ప్రభాకర్, ఏఈ పాషా,ఆర్ఐలు నర్సింలు, హరిశ్, తదితరులున్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీకి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

- లబ్ధిదారులకు గొర్రెల యూనిట్ల పంపిణీకి ప్రణాళిక
- గొర్రెల యూనిట్ వ్యయం రూ.1.25 లక్షల నుంచి రూ.1.75 లక్షలకు పెంపు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్







నవ తెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో రెండో విడత గొర్రెల పంపిణీ పథకం కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, జిల్లా అధికారులు, నియోజవర్గం ప్రత్యేక అధికారులతో రెండో విడత గొర్రెల పంపిణీపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గొర్రెల రవాణాకు ఈ టెండర్ ప్రక్రియ పారదర్శకంగా నిబంధనల మేరకు జాగ్రత్తగా పూర్తి చేయాలన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ పథకం కింద లబ్దిదారుల జాబితా పరిశీలించి, అందులో ఎవరైనా మరణిస్తే నామినీ వివరాలు సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న గొల్ల కుర్మ సంఘాలు, లబ్దిదారులచే లబ్దిదారుని వాటా సేకరణ కోసం షెడ్యూల్ రూపొందించి అవగాహన కల్పించాలని సూచించారు. గొర్రెల యూనిట్ వ్యయాన్ని ప్రభుత్వం రూ.1.25 లక్షల నుంచి రూ.1.75 లక్షలకు పెంచిందన్నారు. వీటిలో 25 శాతం అంటే రూ.43,750లు లబ్దిదారుడి వాటా, మిగిలిన రూ.1,31,250ల సబ్సిడీని ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు. మండల స్థాయిలో అవగాహన సమావేశాలు నిర్వహించి లబ్దిదారుల నుండి వాటా సేకరించాలని కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గొర్రెల కొనుగోలుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి గొర్రెకు భీమా సౌకర్యం, జియో ట్యాగింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరి బాధ్యతను వారు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాపశు సంవర్ధక శాఖ అధికారి, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పశు సంవర్ధక శాఖ జెడి వసంత కుమారి, ఏడీలు, డాక్టర్లు, ప్రత్యేక అధికారులు, శ్రీహరి యాదవ్ పాల్గొన్నారు.

గరుడ కుంభమేళాను ఘనంగా నిర్వహించాలి

నవ తెలంగాణ - న్యాల్‌కల్: మండలంలోని రాఘవ పూర్, ఉమన్నాపూర్ శివారులో గల సరస్వతీ పంచవటీ క్షేత్రం లో ఈ నెల 24 నుంచి ప్రారం భం కానున్న మహాగరుడ కుంభమేళాను అన్ని శాఖల అధికా రులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, భక్తులు సమన్వయంతో విజయ వంతం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాఘవపూర్ పంచవటి క్షేత్రంలో ఏర్పాట్లపై మంజీరా నది ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ శరత్, ఎమ్మెల్యేలు మాణిక్‌రావు, భూపాల్ రెడ్డితో వివిధ శాఖల అధికారులతో కుంభమేళా నది ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం కుంభమేళాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 24 నుంచి మే 5వ తేదీ వరకు మహా గరుడ కుంభమేళాను ఘనంగా నిర్వహించాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు. భక్తులకు స్నానాల గదులు, ఉత్తర భారతదేశపు నాగసాధువులు, విద్యుత్ సౌకర్యం, పారిశుధ్యం, రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. జహీరాబాద్, నారాయణఖేడ్, కర్ణాటక ఆర్టీసీ అధికారులు సమన్వయంతో బస్సులు నడిపించాలన్నారు. రోజూ పదివేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని పంచవటి క్షేత్రం పీఠాధిపతి కాశీనాథ్ బాబా తెలిపారు. సమావేశంలో జిల్లా ఎస్పీ రమణ కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, డీఎస్పీ రఘు, సీఐ వెంకటేశం, ఎస్సై వినయ్ కుమార్, అధికారులు జగదీశ్వర్, ఎల్లయ్య, ఆంటోనీ, వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, బీఆర్ఎస్ మండల నాయకులు రవీందర్, నరసింహారెడ్డి, చంద్రన్నపాటిల్, శేఖర్‌రెడ్డి, భూమారెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని కొనసాగిద్దాం

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డు కొ మురయ్య స్ఫూర్తిని కొనసాగించాలని జిల్లా కలెక్టర్ శరత్ పిలుపునిచ్చారు. దొ డ్డి కొమురయ్య 96వ జయంతిని పుర స్కరించుకొని సోమవారం కలెక్టరేట్ పక్కన గల దొడ్డి కొమురయ్య విగ్రహా నికి కలెక్టర్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్ర మంలో ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి దొడ్డి కొమురయ్య చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో నగేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి ప్రభుత్వం అధికారికంగా జరపడం సంతోష కరమన్నారు. కార్పొరేటర్ పుష్ప నాగేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహనీయులను, పోరాటయోధులను స్మరించుకునే ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు బీరయ్యయాదవ్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య జయంతులను అధికారికంగా నిర్వహిస్తున్నందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆశన్న గౌడ్, రమేష్ గౌడ్, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. మాణిక్యం, టీజీవో అధ్యక్షులు వైద్యనాథ్, త ది త రు లు పాల్గొన్నారు.

ఏప్రిల్ నెలంతా పూలే, అంబేద్కర్ జాతర, బైక్ యాత్ర

కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు



నవ తెలంగాణ - సిద్దిపేట

పూలే, అంబేద్కర్ జన్మదినాలను పురస్కరించుకొని ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా, రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం పూలే, అంబేద్కర్ జాతరలు, బైక్ యాత్రలు నిర్వహిస్తున్నట్లు కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు తెలిపారు. సోమవారం సిద్దిపేట సీఐటీయూ జిల్లా కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లాస్థాయి విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు బక్కెళ్లి బాలకిషన్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ కనుసనల్లోని బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దుచేసి, మనుస్మృతిని భారతదేశ రాజ్యాంగంగా ప్రవేశపెట్టాలని చూస్తోందన్నారు. ఈ కుట్రలను యువతరం ఐక్యంగా తిప్పి కొట్టాలన్నారు. రాజ్యాంగ రక్షణ ద్వారానే దేశం ఐక్యంగా నిలుస్తుందన్నారు. మనుస్మృతి వల్ల మనుషుల మధ్య వైశ్యామ్యాలు సృష్టించబడి దేశముక్కలవుతుందన్నారు. మనువాదాన్ని ప్రతిఘటిద్దామని, రాజ్యాంగాన్ని రక్షించుకుందామన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రణాళిక సంఘం పేరుతో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. 8 ఏళ్ల బిజెపి పాలనలో దళితులపై 300 రేట్లు దాడులు పెరిగాయన్నారు. దళితుల ఏకైక ఉపాధి వనరుగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించి, దళితులకు పని కూడాలేకుండా చేసిందన్నారు. ఆహార సబ్సిడీ ఎత్తివేసి, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి దళిత పేదలకు తీరని ద్రోహం చేసిందన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ రిజర్వేషన్లను సమాధి చేయడానికి ప్రభుత్వ రంగ సంస్థలను నడి బజారులో అమ్ముతోందన్నారు. మనువాదాన్ని మతోన్మాదాన్ని విచ్చలవిడిగా ప్రోత్సహిస్తూ దేశంలో అశాంతిని, ప్రజల జీవితాల్లో అభద్రతలు సృష్టిస్తోందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళితులకు ఏమాత్రం రక్షణ లేదన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటికీ వివిధ గ్రామాలలో దళితులపై దాడులు చేసింది ఆర్ఎస్ఎస్, బీజేపీ గూండాలే అన్నారు. సమావేశంలో ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి ,సీఐటీయూ జిల్లా నాయకులు గోపాల స్వామి, కేవిపిఎస్ జిల్లా నాయకులు కర్రోళ్ల నవీన్, కృష్ణ మూర్తి, కర్రోళ్ల ఎల్లయ్య, బెజగం రాము, దేవయ్య, స్వామి, గాజుల బాబు, ప్రభాకర్, బాలమని, పర్శరాములు పాల్గొన్నారు.

అదానీలకు దోచిపెడుతున్న మోడీ సర్కార్


మాజీ ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా ఇన్చార్జి బోడకుంట వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

దేశ సంపదను ప్రధానమంత్రి మోడీ అదానీ, అంబానీలకు దోచిపెడుతున్నారని మాజీ ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఇన్చార్జి బోడకుంట వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కొండపాక మండలం కుకునూరుపల్లిలో వైస్ ఎంపీపీ దేవి రవీందర్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంపదను కొందరి చేతుల్లో ఉండే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులు దోచుకున్న అదానీ మీద పార్లమెంటులో చర్చించడానికి ప్రధాని అనుమతి ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రాల నుంచి కేంద్రానికి వివిధ రూపాల్లో పన్నులు చెల్లిస్తున్నామన్నారు. ఇక్కడ జరిగే ఏ సంక్షేమ కార్యక్రమానికి కేంద్రం ఆర్థికంగా సహకరించడం లేదన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం ఎలాంటి నిధులు ఇవ్వడం లేదని మండిపడ్డారు. బీజేపీ ఇతర రాష్ట్రాల్లో అరాచకం సృష్టిస్తోందన్నారు. ఎమర్జెన్సీని తలపించేలా రాష్ట్రాల మీదికి సీబీఐ, ఈడీలను పంపిస్తున్నారన్నారు. గతంలో ఎమర్జెన్సీ విధించిన ఇందిరాగాంధీని ప్రజలు ఓడించారని, అదేవిధంగా మోడీని ఓడిస్తామన్నారు,

సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. అన్ని వర్గాలను సమానంగా చూస్తున్న సీఎం కేసీఆర్‌కు అందరూ అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మడుపు భూంరెడ్డి ఎలక్షన్రెడ్డి ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోలా సద్గుణ రవీందర్ ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ కొండపాక పీఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్ భారత జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అనంతుల ప్రశాంత్ స్థానిక ఎంపీటీసీ భూమా గౌడ్ టిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ కుకునూరు పల్లి మాజీ సర్పంచ్ కాచం నవీన్ బోడపట్ల ఐలం యాదవ్ కొనయిపల్లి సర్పంచ్ మిట్టపల్లి వసంత రుషి కుకునూరు పల్లి ఉపసర్పంచ్ జనగామ బాలా గౌడ్ నాయకులు కందూరి ఐలయ్య కో ఆప్షన్ నెంబర్ అజీముద్దీన్ పాల్గొన్నారు.



కాలనీల అభివృద్ధికి పెద్ద పీట



నవతెలంగాణ-అమీన్‌పూర్

గ్రామాల పరిధిలో నూతనంగా ఏర్పడుతున్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్‌పూర్ మండలంలోని కృష్ణారెడ్డి పేట గ్రామ పరిధిలోని కళ్యాణ్ ఎస్టేట్స్ కాలనీలో రూ.70 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు సోమవారం ఉదయం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ దేవానందం, జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, సర్పంచ్ కృష్ణ, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-సంగారెడ్డి

సోమవారం నుంచి ప్రారంభమైన పదో తరగతి పరీక్షల నిర్వహణ సరళిని కలెక్టర్ శరత్ పరిశీలించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, కరుణా హై స్కూల్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లోఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఆయా గదుల్లో తిరుగుతూ, పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరును కలెక్టర్ ఆరా తీశారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని చీఫ్ సూపరింటెండెంట్ లకు సూచించారు .పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను, మౌలిక సౌకర్యాలను పరిశీలించారు.అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండటం పై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ విజయకుమార్, చీఫ్ సూపర్డెంట్లు, తదితరులు ఉన్నారు.



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని చక్రియాల గ్రామానికి చెందిన 25 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పలువురు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరామన్నారు. ఆందోల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో పాటు మళ్లీ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ చౌటకూర్ మండలాధ్యక్షులు శివకుమార్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

జోగిపేటలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం



నవతెలంగాణ-జోగిపేట

శ్రీ జోగినాథ ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక దేవాలయం వద్ద శివపార్వతుల కల్యాణోత్సవాన్ని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ప్రతీ యేడు లాగానే ఈసారి కూడా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ పూజారి వీరభద్రయ్య, సుజిత్ నేతృత్వంలో వేద పండితుల మధ్యన కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరై కళ్యాణోత్సవాన్ని తిలకించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద ఏర్పాటుచేసిన అన్న దాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. ఆలయ కమిటీ తరఫున ఆయనకు శాలువాతో సన్మానించి మెమొంటో బహుకరించారు. ఈ కార్యక్ర మ ంలో జోనాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు శివశంకర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రూ.13 లక్షల సొంత నిధులతో వాటర్ ట్యాంక్



నవతెలంగాణ-హత్నూర

పలుకు పోచమ్మ దేవాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం రూ.13 లక్షల సొంత నిధులతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ వాటర్ ట్యాంక్ నిర్మించి.. సోమవారం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. షేర్ఖాన్‌పల్లి గ్రామ శివారులో పలుగు పోచమ్మ ఆలయ ప్రాంగణంలో రూ.13 లక్షలతో 35000 లీటర్ల సామర్థ్యంతో వాటర్ ట్యాంక్ నిర్మించామని.. ఇది భక్తులకు ఎంతగానో ఉపయోగపడు తుంద న్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పూజారులు ఆయనకు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టూ పక్కల గ్రామాల ప్రజల కొంగు బంగారమైన పలుగు పోచమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంత ప్రజలు వేల సంఖ్యలో భక్తులు హాజరయ్యే ఈ ప్రసిద్ధ క్షేత్రంలో తాగునీటి కోసం భక్తులు ఇబ్బం దులను దృష్టిలో పెట్టుకుని వాటర్‌ట్యాంక్ నిర్మాణం చేసినట్టు తెలిపారు. సీఎం కేసీఆర్ ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నారని.. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ.. ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ ప్రభాకర్, ఆలయ చైర్మెన్ సుదర్శన్ గౌడ్, కమిటీ సభ్యులు నర్సింలు, నాగభూషణం, సురేష్, శివరాజ్, శ్రీనివాస్, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎంఎస్ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిమ్జ్ భూములను రిజిస్ట్రేషన్ చేయాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

నాలుగేండ్లుగా నిలిపివేసిన నిమ్జ్ భూముల రిజిస్ట్రేషన్‌లను వెంటనే చేపట్టాలని టీజేఎస్ నాయకుడు ఆశప్ప ఆధ్వర్యంలో భూబాధితులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇక్కడి రైతులకు భూములు ఉన్నా రుణాలు రాని దుస్థితి నెలకొ న్నదన్నారు. ఆడపిల్లల పెండ్లిళ్ల కోసమనో, ఆసుపత్రి ఖర్చుల కోసం కోసమనో రుణాలు తెచ్చుకుందామన్నా.. రూపాయి కూడా రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చట్ట విరుద్ధంగా తీసుకువచ్చిన నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేసి.. భూ రిజిస్ట్రేషన్ ప్రారంభించాలన్నారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కాగా ఆందోళన విషయం తెల్సుకుని హద్నూర్ ఎస్సై వినయ్ కుమార్ సిబ్బందితో తహసీల్ వద్ద పటిష్ట భద్రత చేశారు. అనంతరం తహసీల్దార్ ఆంటోని మాట్లాడుతూ.. ప్రభుత్వ నిమ్జ్ నోటిఫికేషన్ ఉన్న భూములకు రిజిస్ట్రేషన్ చేసేందుకు చట్ట ప్రకారం అవకాశం లేదన్నారు. ఆందోళన చేపట్టిన వారిలో భూబాధితులు సంజీవ రెడ్డి, రాజిరెడ్డి, వైద్యనాథ్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

రాష్ట్రంలో హార్ట్‌ఎటాక్ ద్వారా సంభవిస్తున్న మరణాలను తగ్గించడానికి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశానుసారం సీపీఆర్‌పై ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలని ఉద్దేశంతో మండలంలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులకు, వివిధ శాఖల అధికారులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మధుకర్ సీపీఆర్ పద్ధతిని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి సర్పంచులు చిమ్ముల నరసింహారెడ్డి, గడ్డం హనుమంత్ రెడ్డి, నాయకులు నక్క వెంకటేష్ గౌడ్, పి సంజీవరెడ్డి, ఆంజనేయులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ నరసింహగౌడ్ కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో గల ఐటిడబ్ల్యూ సిగ్నోడు కమ్యూనిటీ హాల్ కార్యక్రమాన్ని, స్థానిక కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్‌తో కలిసి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం తమ పేర్లను నమోదు చేయించుకొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండో విడత అమీన్పూర్ మున్సిపాలిటీలో కొనసాగుతుందని ఇదేవిధంగా కాలనీవాసులు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ మరియు స్థానిక కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్‌లను కాలనీల వాసులు ఘనంగా సన్మానించారు.

ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

- కొమురయ్య స్ఫూర్తిని కొనసాగించాలి :
సంగారెడ్డి కలెక్టర్ శరత్, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



సంగారెడ్డి



నారాయణఖేడ్



జోగిపేట



సంగారెడ్డి



జోగిపేట



ఝరాసంగం

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. సంగారెడ్డిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు ముఖ్య అతిథులుగా పాల్గొని కొమురయ్య విగ్రహానికి నివాళ్లర్పించారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కొమరయ్య స్ఫూర్తిని ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. కలెక్టరేట్ పక్కన గల సండే మార్కెట్లో దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య 96వ జయంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ నగేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరపడం సంతోషకరమన్నారు. కార్పొరేటర్ పుష్ప నగేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మహనీయులను, పోరాట యోధులను స్మరించుకునే విధంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. బీరయ్య యాదవ్ మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య ఆశయాలు, ఆదర్శాలకు అనుగుణంగా, వారి స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి జగదీష్, కురుమ యువత సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కోల్కూరి ప్రవీణ్ కుమార్, సంగారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ ఉమామహేశ్వర్, జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు పాండు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఉద్యమిద్దామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ అన్నారు. సంగారెడ్డిలో కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్‌లు మాట్లాడారు. దోపిడీలకు వ్యతిరేకంగా కొమరయ్య స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, సత్య గౌడ్ యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌డెస్క్ : నారాయణఖేడ్ మండలంలోని జుకల్ శివారులో గల డబుల్ బెడ్ వద్ద గల దొడ్డి కొమురయ్య విగ్రహానికి ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పి ంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కొమరయ్య జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ కురుమ,ఉపాధ్యక్షులు మల్‌గొండ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పరమేష్, మండల గొర్రె కాపరుల సంఘం అధ్యక్షులుజైపాల్ కురుమ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం : మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్ సర్వీస్ పాయింట్‌లో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో జాగృతి కన్వీనర్ పాండు ముదిరాజ్, ప్యారవరం డిప్యూటీ సర్పంచ్ మాణిక్యం యాదవ్, దేవరంపల్లి డిప్యూటీ సర్పంచ్ శివశంకర్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు చింతల్ శివరాజ్, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ దిగంబర్, గ్రామ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ శ్యామయ్య, నాగరాజ్, శ్రీనివాస్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేట క్లాక్ టవర్ వద్ద జోగిపేట కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి జోగిపేట ఆ సంఘం అధ్యక్షుడు బిర్ల శంకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య ఆశయాలను ప్రతీ ఒక్కరూ ఆచరించి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కేఆర్ మల్లయ్య ఉపాధ్యక్షులు కడల విట్టల్, కార్యదర్శి గొల్ల శరత్ బాబు, కోశాధికారి కె.ఆర్ రమేష్, సభ్యులు శివరాజ్, కేఆర్ ప్రభు, మల్లేశం, రేవల్లి రాజు, భాను, మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కురుమ యూత్ సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ చౌరస్తాలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం సంగారెడ్డి జిల్లా యూత్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం దొడ్డి కొమురయ్య జయంతి మరియు వర్ధంతిలను అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ప్రభుత్వానికి కురుమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. అందోల్ నియోజకవర్గ కురుమ సంఘం కార్యదర్శి కడాల రమేష్, జోగిపేట కురుమ సంఘం కార్యదర్శి చిందం కుమార్, జోగిపేట కురుమ సంఘం యూత్ అధ్యక్షులు ఊస శివశంకర్, డైరెక్టర్ శ్రీనివాస్, హరికృష్ణ, శివకృష్ణ సంఘం నాయకులు లక్ష్మణ్, గోపాల్, జోగినాథ్, సాయికృష్ణ, శ్రీనివాస్, అంజి, తులసి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు, ఆరోగ్య మహిళపై అవగాహన కల్పించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో కంటి వెలుగు, ఆరోగ్య మహిళ కార్యక్రమాలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మెడికల్ ఆఫీసర్‌లు, మండల పంచాయతీ అధికారులు, ఏపిఓలు, ఏపీడీలు,సంబంధిత అధికారులతో కంటి వెలుగు, ఆరోగ్య మహిళ, జీ ఓ 58,59, లేబర్ మొబిలైజేషన్, నర్సరీలు, తెలంగాణకు హరితహారం, సోషల్ వెల్ఫేర్ హౌస్ సైట్స్ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించి, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతీ గ్రామ పంచాయతీలో కంటి వెలుగు శిబిరాలను, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి సమన్వయంతో సజావుగా నిర్వహించాలన్నారు. ప్రతిరోజు శిబిరాలకు ప్రజలు వచ్చేలా చైతన్య పరచాలన్నారు. కంటి వెలుగు శిబిరాలలో తాగు నీరు, పారిశుధ్యం కు సంబంధించి ఎలాంటి సమస్య లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.ఆరోగ్య మహిళా కేంద్రాలపై విస్తృత ప్రచారం చేయాలనీ,మహిళలు ఆరోగ్య మహిళా కేంద్రాలను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా అధికారులు, ఎంపిడిఓలు కేంద్రాలను సందర్శించాలని సూచించారు. విజిటర్స్ రిజిస్టర్ నిర్వహించాలని మెడికల్ ఆఫీసర్‌లకు సూచించారు. జీవో 58, 59 క్రింద జూన్2, 2020 వరకు అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలో ఉన్నవారు ఈనెల 30 వరకు మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకోవాలని.. టామ్ టామ్ ద్వారా ప్రచారం చేయాలని తహసీల్దార్లకు సూచించారు. అర్హులందరూ లబ్ది పొందేలా చూడాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో ప్రతీ గ్రామపంచాయితీలో ఆక్టివ్ లేబర్లో 50 శాతానికి తక్కువ కాకుండా కూలీలు పనికి హాజరయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేబర్ మొబిలైజేషన్‌లో తక్కువ పురోగతి ఉన్న మండలాలు వచ్చే వారంలోపు పురోగతి సాధించాలని, లేనట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో అన్ని నర్సరీలో వంద శాతం జర్మినేషన్ వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న హరితహారానికి మొక్కలు సిద్ధం చేసుకోవాలన్నారు. హరితహారంకు సంబంధించి ఆయా శాఖలు లక్ష్యాల మేరకు చర్యలుచేపట్టాలన్నారు. గ్రామ పంచాయతీ వారిగా స్థలాలను గుర్తించి, గుంతలు తీసి సిద్ధం చేయాలన్నారు.సోషల్ వెల్ఫేర్ హౌస్ సైట్స్‌కు సంబంధించి వినియోగించని భూముల వివరాల జాబితాను అందించాలని తహశీల్దార్‌లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ సిఈఓ ఎల్లయ్య, డిఎఫ్ఓ శ్రీధర్‌రావ్, డీఎంఅండ్‌హెచ్ఓ డా.గాయత్రీ దేవి, వివిధ శాఖల అధికారులు, ఏపిడిలు, మెడికల్ ఆఫీసర్లు, తహశీల్దార్ లు,ఎం పి డిఓలు, ఏపిఓలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.



వలస కార్మికులకు అండగా అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బీహార్‌కు చెందిన రాజ్ కిషోర్, రింకుదేవీ దంపతులు ఉపాధి కోసం వలస వచ్చి.. బొల్లారం మున్సిపాల్టీలోని పోచమ్మ బస్తీలో నివసిస్తున్నారు. అయితే అనారోగ్యంతో బాధపడుతున్న రింకుదేవీ ఆదివారం మధ్యాహ్నం ఎర్రగడ్డలోని ఈఎస్ఐ ఆసుపత్రిలో మృతి చెందింది. రాజ్ కిషోర్‌కు తన భార్య మృతదేహాన్ని స్వరాష్ట్రానికి తీసుకెళ్లే స్తోమతలేని దీన పరిస్థితుల్లో ఉండడం.. బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతిరెడ్డి అనిల్ కుమార్‌రెడ్డి తన స్నేహితుల ద్వారా తెలుసుకున్నాడు. వెంటనే స్పందించి మృతురాలి కుటుంబీకులను పరామర్శించారు. అంబులెన్స్ మాట్లాడి మృతదేహాన్ని బీహార్ తరలించడానికి రూ.15,000 సాయాన్ని అందించారు. దీంతో అనిల్‌కుమార్‌రెడ్డికి రాజ్‌కిషోర్ కృతజ్ఞతలు తెలిపాడు.

సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-హత్నూర

అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వ యంతోనే అభివృద్ధి పనులు సాధ్య మవుతాయని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షులు వావిలాల నర్సింలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలన్నారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో మంచి నీటి, విద్యుత్ సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కానీ అధికారులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఎంపీడీవోను ఆదేశించారు. అందరు కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో శారదా దేవి, వైస్ ఎంపీపీ పండుగ లక్ష్మి రవి కుమార్, బి ఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ సువర్ణ, పీఏసీఎస్ చైర్మెన్ దుర్గారెడ్డి,రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత ప్రతీ ఒక్కరి బాధ్యత

- స్వచ్ఛ సర్వేక్షన్-2023 సైకిల్ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి





నవతెలంగాణ-పటాన్‌చెరు

పర్యావరణానికి పెనుముప్పుగా మారిన ప్లాస్టిక్‌ను నియంత్రించడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఎంచుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షన్-2023 కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి మైత్రి మైదానం వరకు ఏర్పాటుచేసిన సైకిల్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరికి స్వచ్ఛతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ ద్వారా వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నదన్నారు. ప్రధానంగా చెత్తను బహిరంగ ప్రదేశాల్లో పారవేయకుండా స్వచ్ఛ ఆటోలకు అందించడంతోపాటు 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను వినియోగించొద్దని కోరారు. ప్రతీ ఒక్కరూ తమ తమ ఇళ్ల ఆవరణలో మొక్కల పెంపకానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, జీహెచ్ఎంసి అధికారులు, సైక్లింగ్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ..

పటాన్‌చెరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 43 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన రూ.43 లక్షల విలువైన చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద తల్లిదండ్రులకు ఆడపిల్లల పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో ఈ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఆత్మ కమిటీ చైర్మెన్ కుమార్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తహసీల్దార్ పరమేశం, ఎంపీడీవో బన్సీలాల్, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి సర్కారు పెద్దపీట



నవతెలంగాణ రామచంద్రాపురం

మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని నాగులపల్లి గ్రామంలో రూ.22 లక్షల సొంత నిధులతో నిర్మించిన మసీద్ ఏ షేక్ అహ్మద్ మసీదును స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మతపెద్దలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరమత సహనానికి పటాన్చెరు నియోజకవర్గం మారుపేరని అన్నారు. నియోజకవర్గంలో కులం, మతం, ప్రాంతం, వర్గం తేడా లేకుండా అన్ని మతాలకు పెద్దపీట వేస్తూ వారి వారి ప్రార్థన స్థలాల నిర్మాణాలకు సంపూర్ణ ఆర్థిక సహకారం అందిస్తున్నామన్నారు. ఇప్పటికే 170 పైగా దేవాలయాలను నిర్మించడంతోపాటు, మసీదులు, దర్గాలు, ఆశిర్ఖానాలు, చర్చిలు నిర్మిస్తున్నామన్నారు. మైనారిటీల కోసమే ప్రత్యేకంగా గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిదుతోందన్నారు. మైనారిటీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు రుణాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ రాములు గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కేతకీనీ సందర్శించిన చెన్నూరు సివిల్ కోర్టు జడ్జి



నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయన్ని మంచిర్యాల జిల్లా చెన్నూరు సివిల్ కోర్టు జడ్జి సిహెచ్. సంపత్ సోమవారం సందర్శించారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. గర్భగుడిలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అధికారులు శాలువా పూలమలతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

మహనీయుల జీవితాలు స్ఫూర్తిదాయకం



నవతెలంగాణ-పటాన్‌చెరు

భారతదేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాపితం చేసిన మహనీయులు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విశ్వ గురు మహాత్మా బసవేశ్వర విగ్రహాలను ఏర్పాటుచేసి భవిష్యత్ తరాలకు వారి స్ఫూర్తిని అందించేందుకు కృషి చేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. విగ్రహాల ఆవిష్కరణ ఏర్పాట్లపై సోమవారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలు విగ్రహావిష్కరణలకు హాజరయ్యేలా చూడాలని ప్రతినిధులకు సూచించారు. వీటితో పాటు మహాత్మా గాంధీ, చత్రపతి శివాజీ, చాకలి ఐలమ్మ ల విగ్రహాలను ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా దళితుల ఆర్థిక అభ్యున్నతి కోసం దళిత బంధు ప్రవేశపెట్టి వారి జీవితాల్లో వెలుగు నింపిన మహోన్నత నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఈనెల 14న రాష్ట్ర రాజధాని హైదరాబాదులో 120 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈనెల 12న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల తండా, 13న కొల్లూరులో, 14న పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. 16న బీరంగూడ చౌరస్తాలో విశ్వగురు మహాత్మ బసవేశ్వర విగ్రహాలను ఆవిష్కరించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు పాండు, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.30,000 విరాళం

నవతెలంగాణ- కొండాపూర్

మండల పరిధిలోని మాచేపల్లిలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణ పనులకు కొండాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ రూ. 30,000 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో హరిదాస్పూర్ ఎంపిటిసి కిషన్, కొండాపూర్ ఎంపీటీసీ నరసింహారెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




చేతులు శుభ్రం చేసుకోవడానికి వెళ్లి.. నీట మునిగి



నవతెలంగాణ -పాపన్నపేట

ఏడుపాయల ఆలయ సమీపంలోని మంజీరా నది రెండో వంతెన సమీపంలో చేతులు శుభ్రం చేసుకోవడానికి వెళ్లిన ఓ వ్యక్తి కాలుజారి నీటిమునిగి మృతి చెందాడు. ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ పట్టణానికి చెందిన సకినాల విఘ్నేష్ (33) వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆదివారం స్నేహితులతో కలిసి ఏడుపాయల ఆలయం వద్దకు వచ్చాడు. మధ్యాహ్నం సమయంలో రెండో వంతెన సమీపంలో చేతులు శుభ్రం చేసుకోవడం కోసం వెళ్ళి.. కాలుజారి నీట మునిగాడు. స్థానికుల సహాయంతో తోటి స్నేహితులు పలు చోట్ల వెతికారు. అయినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో చుట్టూ పక్కల గాలించగా రాత్రి నీటిలో మృత దేహం కనిపించింది. గజ ఈత గాళ్ల సహాయంతో మృత దేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి అన్న సందీప్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



నవతెలంగాణ

3

మెదక్

మంగళవారం 04 ఏప్రిల్ 2023

పోషణ పక్వాడ్ ఉత్సవాలు



నవతెలంగాణ-హవేళీఘణపూర్

చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని హవేలీఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. పోషక విలువల గురించి తెలియజేస్తూ గర్భిణీలు, బాలింతలు, మహిళలు చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవాలన్నారు. చిన్నపిల్లలకు బాలామృతం ఖచ్చితంగా అందించాలని, ప్రభుత్వం గర్భిణీలకు బాలింతలకు పోషకాహార విలువలతో పాటు కూడిన పోషకాలను అందించడం కోసం ప్రత్యేక ఏర్పాటు చేసిందని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఐదుగురికి అక్షరాభ్యాసం ఐదుగురికి అన్నప్రస్థానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో శ్రీరామ్, సర్పంచ్ సవిత శ్రీకాంత్, సూపర్వైజర్ విజయలక్ష్మి, భాగ్యలక్ష్మిసర్దన ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది మధుమోహన్ అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందగోకుల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సౌడ యాదగిరి వారం రోజుల క్రితం మృతి చెందాడు. కాగా అతని కుటుంబాన్ని సోమవారం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠ రెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శించారు. రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందచేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజ మహేందర్ , మండల అధ్యక్షుడు లింగం గౌడ్, మధుసూదన్ రెడ్డి, మారుతి, నసిరుద్దీన్, అందే స్వామి, కాకి రాజయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దళితబంధును దేశం అంతటా అమలు చేయాలి



నవతెలంగాణ-నిజాంపేట

రాష్ట్రంలో అమలు చేస్తున్న దళితబంధును.. దేశం అంతటా కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ ర్యాకం శ్రీరాములు డిమాండ్ చేశారు. నిజాంపేట మండల కేంద్రంగా సోమవారం నూతన బస్టాండ్ ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టారన్నారు. తెలంగాణలో ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ద్వారా అనేక దళిత కుటుంబాలు అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నాయన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ పథకాలను కాపీ కొట్టిన మాదిరిగానే దళితబంధు పథకాన్ని కూడా దేశమంతటా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఏ విధంగా ఏర్పాటు చేశారో.. అదే మాదిరిగా ఢిల్లీ కేంద్రంగా పార్లమెంట్ ఎదురుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పి తన ఔన్నత్యాన్ని చాటుకోవాలని డిమాండ్ చేశారు.

ఆర్టిజన్‌లను యథావిధిగా కొనసాగించాలి



నవతెలంగాణ-నిజాంపేట

కరెంట్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న ఆర్టిజన్లను బదిలీలు చేయడంతో తీవ్ర ఇబ్బందుల గురవుతున్నామని.. తమను యథావిధిగా కొనసాగించాలని మండలంలోని పలు సబ్ స్టేషన్ల ఆర్టిజన్లు ఆవేదన వ్యక్తం చ చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు సోమవారం నిజాంపేట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. బదిలీలతో కరెంటు సమస్య ఏర్పడినప్పుడు ఒక ఫీడర్‌కు ఎల్‌సి తీసుకుంటే మరో పీడర్‌కు కరెంటు సప్లై ఉంటుందన్నారు. గత నెల రోజుల క్రితం ఆర్టిజన్ రవి కరెంట్ షాక్‌కు గురై రెండు చేతులు కోల్పోయాడన్నారు. దీంతో అతని కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఏఈ, ఏడీ, డిఈలు ఉన్నత అధికారులతో మాట్లాడి తక్షణమే బదిలీలు చేసిన వారిని యథావిధి స్థానంలో చేర్చాలని.. అప్పుడే ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉంటుందన్నారు. మునుముందు వచ్చే వర్షాకాలంలో చాలా ఇబ్బందులు ఉంటాయి కావున త్వరగా చర్యలు చేపట్టి బదిలీలుగా వెళ్లిన ఆర్టిజన్లను యథావిధి స్థానంలో ఉంచేలా చూడాలని అధికారులను వారు వేడుకుంటున్నారు.

నేటి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-తూప్రాన్‌రూరల్, మనోహరాబాద్

నేడు(మంగళవారం) ఘనపూర్ శివారులోని ఎస్ఎఫ్‌గార్డెన్లో నిర్వహించనున్న తూప్రాన్ మండల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పార్టీ తూప్రాన్ మండలాధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం తూప్రాన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేటి ఉదయం 11 గంటలకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, జెడ్పిటిసి రాణి సత్యనారాయణ గౌడ్, ఎంపీపీ స్వప్న వెంకటేష్ యాదవ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల ఇన్చార్జులు ఎగ్గ మల్లేశం, బోడ వెంకటేశ్వర్లు, ఎఫ్డిసి చైర్మన్ ప్రతాపరెడ్డి, జడ్పీ చైర్మన్ హేమలత శేఖర్‌గౌడ్, మాజీ ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డిలు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, ప్యాక్స్ డైరెక్టర్లు, బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు భగవాన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, సీనియర్ నాయకులు కిష్టారెడ్డి, రమేష్ యాదవ్, ఆకుల నర్సింలు పాల్గొన్నారు.

ఓబీసీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల



నవతెలంగాణ-నర్సాపూర్

బీజేపీ తెలంగాణ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో పల్లె పల్లెకు ఓబిసి - ఇంటింటికీ బిజెపి అనే కార్యక్రమ కరపత్రాలను సోమవారం నర్సాపూర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు రఘువీరా రెడ్డిల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఓబీసీలకు చేపడుతున్న సంక్షేమ పథకాలను ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో పల్లె పల్లెకు ఇంటి ఇంటికి వెళ్లి వివరిస్తావన్నారు. పల్లె పల్లెకు ఓబీసీ-ఇంటింటికి బిజెపి అనే కార్యక్రమాన్ని ఈనెల 6 నుంచి 14 వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోడ రాజేందర్, నాయకులు బాల్ రెడ్డి, ఎల్లం, సత్యనారాయణ, బాల్‌రాజ్‌లు ఉన్నారు.

పదో తరగతి పేపర్ బయటకు రావడంపై సమగ్ర విచారణ జరిపించాలి



నవతెలంగాణ-మెదక్‌టౌన్

వికారాబాద్ జిల్లా తాండూరులో పదో తరగతి తెలుగు పరీక్ష పేపర్ బయటకు రావడంపై సమగ్ర విచా రణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ అన్నారు. పరీక్ష ప్రారంభం అయిన గంటలోనే వాట్సప్ లో పేపర్ బయటకు వచ్చినట్లుగా తెలుస్తుందని.. లక్షలాది మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరైయారని, వారికి ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు తక్షణ మే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్య క్షులు జగన్, నాయకులూ అజయ్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

శాంతియుతంగా పండగలు జరపాలి



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. ఈ నెలలో జరిగే హనుమాన్ జయంతి, రంజాన్ పండుగలను హిందూ, ముస్లింలు శాంతియుత వాతావ రణంలో జరుపుకోవాలని సూచించారు. ఏమైనా ర్యాలీలు నిర్వహించాలని అనుకుంటే ముందస్తు అనుమతి తీసుకోవాలని ఇరు మత పెద్దలకు సూచించారు. ఏఎ స్ఐ ప్రతాప్, లక్ష్మి, ఉప సర్పంచ్ బాబు, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్, ఇతర మతాల నాయకులు లక్ష్మి నర్సింలు, మావురం రాజు, మహంకాళి, చేరిర్యాల చంద్రశేఖర్, నారగౌడ్, లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, సునీత, రైటర్ రాజు, నవీన్, సాయిబాబా, సోహెల్, నితిన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిరోజు పది పరీక్షలు ప్రశాంతం

- మెదక్ జిల్లాలో 10706 విద్యార్థులకు గాను 10674 మంది హాజరు
- మొత్తంగా 32 మంది గైర్హాజరు

నవతెలంగాణ-మెదక్‌టౌన్

పదో తరగతి పరీక్షలు సోమవారం రోజున మెదక్ జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా రెగ్యులర్ విద్యార్థులు 10,700 మంది విద్యార్థులకు గాను 10,600 మంది హాజరయ్యారు. 29 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అలాగే ప్రయివేటు విద్యార్థులు 6 గురు ఉండగా.. ముగ్గురు హాజరై, ముగ్గురు గైర్హాజరు అయ్యారు. మొత్తంగా జిల్లాలో 10,706 విద్యార్థులకు గాను 10,674 మంది హాజరైనట్లు డీఈవో రాధాకిషన్ తెలిపారు. కాగా కలెక్టర్ రాజర్షి షా కొల్చారం పరీక్షా కేంద్రాన్ని సంద ర్శిం చారు. అడిషనల్ కలెక్టర్ రమేష్ నర్సాపూర్‌లోని పరీక్ష కేంద్రాన్ని, డివో రాధాకృష్ణ నర్సాపూర్, మెదక్, ఆర్‌డిఓ మెదక్, స్క్వాడ్ అధికారులు రామాయంపేట, మెదక్, నిజాంపేట్, మాసాయిపేట్, కౌడిపల్లి, తూప్రాన్, పరీక్ష కేంద్రాలను సందర్శించారు.

మెదక్‌డెస్క్ : చేగుంట మండల పరిధిలో చందాయిపేట ఉన్నత పాఠశాల, మక్క రాజుపేట, రెడ్డిపల్లి, వడియారం, చేగుంట, దీప్తి విద్యాలయం ప్రైవేట్ పాఠశాల, మొత్తం ఆరు పరీక్ష కేంద్రాల్లో 793 మంది విద్యార్థులకు గానూ అందరూ పరీక్షలకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ అమలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. కరోనా కారణంగా గత రెండేండ్లుగా పరీక్షలు రాయలేకపోయారని.. ఈసారి పదవ తరగతి పరీక్షలు రాస్తున్నందున చాలా సంతోషంగా ఉందన్నారు.

నిజాంపేట : మండలంలో మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని.. ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు జరిగినట్లు పరీక్షల డిపార్ట్మెంట్ ఆఫీసర్ రషీద్, సిఎస్ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రాల వద్ద ఇద్దరు వైద్యులు 10 మంది ఇన్విజిలేటర్లు ఒకరు సీఎస్ గా బాధ్యతలు నిర్వహిస్తు న్నామన్నారు. మండలంలోని ఏడు జిల్లా పరిషత్ స్కూల్‌ల నుండి 170 మంది విద్యార్థులుహాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

చిలిపిచేడ్ : మండలంలో చిలిపిచేడ్,ఫైజాబాద్, గౌతపూర్, సొమ్మక్కపేట్, చండూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల నుంచి మొత్తంగా 172 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. పరీక్షా కేంద్రం వద్ద ఎస్సై మహమ్మద్‌గౌస్ బందోబస్తు చేపట్టారు.

పెద్దశంకరంపేట్ : పేటలో గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి బుజ్జా నాయక్ తెలిపారు. తొలిరోజు మొత్తంగా 379 మంది హాజరు కావల్సిఉండగా.. ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారని వివరించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షల చీఫ్ సూపరిండెంట్లుగా సుజాత, శ్రీనివాసులు వ్యవహరిస్తున్నారని వివరించారు..

వెల్దుర్తి : జడ్పీహెచ్ఎస్ వెల్దుర్తి కి చెందిన 250 మంది విద్యార్థులకు గాను 249 మంది హాజరై.. ఒకరు గైరాజు అయినట్లు డిపార్ట్మెంటల్ అధికారి యాదగిరి తెలిపారు. జెడ్పీహెచ్ఎస్ కుకునూర్ పాఠశాలకు చెందిన 136 విద్యార్థులు అందరూ హాజరయ్యారన్నారు. జెడ్పీహెచ్ఎస్ మాసాయిపేట్ పాఠశాలకు చెందిన 108 మంది విద్యార్థుల్లో అందరూ హాజరయ్యారు. మొత్తంగా రెండు మండలాల్లో 494 మందికి 493 విద్యార్థులు పరీక్షలు రాశారు.

పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-కొల్చారం

పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో మండల కేంద్రం కొల్చారం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. మొదటి రోజు పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిసిందని, ఏ ఒక్క విద్యార్థి కూడా డిబార్ కాలేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సి.సి.వెబ్ కెమెరా ద్వారా ఎన్ని గంటలకు ప్రశ్నాపత్రాలు తెరిచి విద్యార్థులకు అందించారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులలో విదార్థులు పరీక్షలు రాస్తున్న సరళిని నిశితంగా పరిశీలించారు. అనంతరం ఇన్విజిలేటర్ ను ఆబ్సెంట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రమేష్, డీఈఓ రాధాకిషన్, ఆర్డీవో సాయి రామ్, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో గణేష్ రెడ్డిలు ఉన్నారు.















ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు







నవతెలంగాణ-నిజాంపేట

హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలకు మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామం నుండి కురుమ నాయకులు.. బీఆర్ఎస్ నాయకులు దయాకర్ ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు.. రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించడం చాలా సంతోషమన్నారు. అనంతరం ఎగ్గే మల్లేశంను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో శివొల్ల మల్లేశం కురుమ, మహేష్ ,సత్తయ్య , ఈరోల్ల యాదగిరి, ప్రశాంత్, నర్సింలు, స్వామి, బిక్షపతి , లింగం, కొమరయ్య పాల్గొన్నారు.

మెదక్‌టౌన్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని అధికారికంగా మెదక్ మున్సిపాల్టీలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో తొలి అమరుడైన రైతు దొడ్డి కొమురయ్య భూస్వాములకు, దేశ్ పాండే, దేశ్ ముఖ్, జాగిర్దారులకు వ్యతిరేకంగా పోరాడాడని గుర్తు చేశారు. ఆయన్ని త్యాగాన్ని గుర్తించి.. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం చాలా గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్లు భీమరి కిషోర్ కుమార్, ఎండి సమయుద్దిన్, వంజరి జయరాజు, ముస్లపురం రాజలింగం, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, నాయకులు గోదల సాయి, మధు, ఏ ఆర్ మహేష్, డిఈ, ఆర్ఓ అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి : తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమానికి ఊపిరి పోసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడుకలను మండల పరిధిలోని చేరిలా గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి.. స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమ చరిత్రలో దొడ్డి కొమురయ్య కీలకపాత్ర పోషించారన్నారు. గొర్రెల కాపరుల కుటుంబంలో జన్మించి.. ఒక మహోన్నత ఉద్యమానికి ఆద్యుడు అవ్వడం గొప్పవిషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలను నిర్వహించడం హర్షణీయమన్నారు. ఆయన విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసి.. పాఠ్యపుస్తకాల్లో ఆయన జీవిత చరిత్రను ప్రచురించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఆంజనేయులు, కురుమ సంఘం అధ్యక్షులు బిక్షపతి, నెల్లూరు బీరప్ప, యూత్ అధ్య క్షులు యాదగిరి, భాస్కర్, ంరాజు, నరసింహులు, వీరభద్ర యూత్ సభ్యులు పాల్గొన్నారు.



చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-టేక్మాల్

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యంగా లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ భారతి అన్నారు. మండల పరిధిలోని కాద్లూర్ గ్రామంలో గల యుపిఎస్ పాఠశాలలో సోమవారం పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ.. అత్యధిక పోషక విలువలు గల చిరుధాన్యాలతో ఆరోగ్యం బాగుంటుందన్నారు. కొర్రలు. జొన్నలు, సజ్జలు, రాగులు, ములుగ ఆకు, శనిగలు, వేరుశనగలు, పల్లి పట్టీలు, పెసర్లు, గోధుమలు తదితర చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు ఆకు కూరగాయలు, పాలు, అధిక పోషక విలువలు గల పదార్థాలు తీసుకోవాలన్నారు. మైనర్ వివాహాలు చట్టరీత్యా నేరమని.. అలా చేస్తే1089కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో. అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి, జయరాన్ని, ప్రమీల, ప్రధానోపాధ్యాయురాలు షాహినా బేగం, విజయ సారథి, సంధ్య విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవంలో ప్రముఖులు



నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని ఎనగండ్ల శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాకిటి సునీత లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లా డుతూ.. రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే వార్షికోత్సవంలో భాగంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించిన గౌడ కులస్తులకు హృదయ పూర్వక అభిన ందనలు తెలిపారు. అదేవిధంగా నేడు (మంగళవారం) జరిగే బోనాల ఊరేగింపులో భాగంగా ప్రతి ఒక్కరూ పాల్గొ ని విజయ వంతం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పిటిసి మేఘమాల సంతోష్, సర్పంచ్ దామన్న గారి వీరారెడ్డి, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయ కులు రెడ్డిపల్లి సాయిబాబా గౌడ్, కళాకారుడు కొమ్ముల శేఖర్ గౌడ్, మాజీ ఎంపిటిసి కవిత శ్రీనివాస్ గౌడ్, కొమ్ముల నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నఘనపూర్ సొసైటీని సందర్శించిన డీసీవో కరుణ



నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని చిన్నఘనాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సోమవారం మెదక్ డీసీఓ కరుణ సందర్శించారు. గతంలో పీఏసీఎస్ సీఈఓగా పనిచేసిన సత్యనారాయణ రెడ్డిని ప్రస్తుత పాలకమండలి సీఈఓ బాధ్యత నుంచి తప్పించిన విషయం తెలిసిందే. ఈ విషయమై గ్రామానికి చెందిన రైతులు, సంఘం సభ్యులు గత మంగళవారం మెదక్ కలెక్టరేట్‌లో డీసీఓను కలిసి సత్యనారాయణ రెడ్డిని సీఈఓ గా కొనసాగించాలంటూ వినతి పత్రం అందజేశారు. దీంతో పీఏసీఎస్‌ను సందర్శించిన డీసీఓ అక్కడి సంఘం సభ్యులతో సోమవారం సమావేశమై వారి నుండి అభిప్రాయాలను సేకరించారు. కొందరు రైతులు మాట్లాడుతూ.. సహకార సంఘంలో అక్రమాలు జరిగాయని వాటిపై విచారణ చేపట్టాలని డిసివో కరుణను కోరారు. ఇందుకు స్పందించిన డిసివో త్వరలోనే విచారణ చేపట్టి పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్, కమిషనర్ కు అందజేసి వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఓ వెంట సంఘం చైర్మన్ నాగయ్య, పాలక మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

చేగుంట అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం



నవతెలంగాణ- మెదక్‌డెస్క్

చేగుంటలో మాజీ మంత్రి దివంగత ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి తప్పా.. ఏ పార్టీ అభివృద్ధి చేయలేదని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేగుంట మండలం కర్నాల్‌పల్లి రేణుక ఆలయంలో సోమవారం దేవతకు పూజచేసి.. ముత్యం రెడ్డి ఆశయ సాధన కోసం ఆత్మగౌరవ యాత్ర 42వ రోజు కర్నాల్ పల్లి ఎల్లమ్మ దేవాలయం వద్ద యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిదేండ్ల నుండి అభివృద్ధిలో చేగుంట దూరంగా ఉందని, గతంలో ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి తప్ప మరేంలేదన్నారు. 2009 నుండి 14వ సంవత్సరం వరకు ఎలా అభివృద్ధి చేశామో, రేణుక ఎల్లమ్మ దేవత ఆశీస్సులతో అధికారంలోకి రాగానే చేగుంటను అభివృద్ధి చేస్తామని వారు తెలిపారు. సీనియర్ నాయకులు ఆగం, గణేష్, వడ్ల నవీన్, స్టాలిన్ నర్సింలు, కొండి శ్రీనివాస్, ఆంజనేయులు, చింతాకుల లింగం కుమార్ బాలరెడ్డి, మాసాయి పేట శ్రీనివాస్, సాయికుమార్, తయ్యబ్, కర్ర శంకర్, రాజు, పట్నం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సింహ రెడ్డికి విద్యారత్న అవార్డు అందజేత



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని పిఎస్ రెడ్డి పాఠశాల అధినేత పల్లే నరసింహారెడ్డికి సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, అరుణోదయ సంఘం అధినేత్రి విమలక్క చేతుల మీదుగా విద్యారత్న అవార్డును అందజేశారు. నరసింహ రెడ్డి 30 ఏండ్లుగా పి.ఎస్.రెడ్డి పాఠశాల ద్వారా ఎంతో మంది విద్యార్థులకు మంచి బోధన అందిస్తూ వస్తున్నారు. పిఎస్‌రెడ్డి పాఠశాలలో చదివిన విద్యార్థులు నేడు వివిధ రంగాలలో ఉన్నత పదవుల్లో ఉనారు. అదేవిధంగా నరసింహారెడ్డి రోటరీ క్లబ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. నరసింహారెడ్డి సేవలను గుర్తించిన అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ద్వారా నరసింహారెడ్డిని విద్యారత్న అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యారత్న అవార్డు గ్రహీత నర్సింహారెడ్డి మాట్లాడుతూ తను 30 ఏండ్లుగా తన పాఠశాల ద్వారా అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం చేత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రోటరీ క్లబ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. తన సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో తన కు విద్యారత్న అవార్డు అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మునుముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతానని నరసింహారెడ్డి తెలిపారు.

మనువాదాన్ని ప్రతిఘటిద్దాం.. రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం



నవతెలంగాణ-మెదక్‌టౌన్

మనువాదాన్ని ప్రతిఘటించేందుకు.. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతీ ఒక్కరు సిద్ధం కావాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏం అడివయ్య, మెదక్ జిల్లా కార్యదర్శి బి సంగమేశ్వర్ పిలుపునిచ్చారు. సోమవారం మెదక్ కేవల్ కిషన్ భవనంలో కేవీపీఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆత్మగౌరవం, సమానత్వం, కులనిర్మూలన లక్ష్యాలతో కెవిపిఎస్ ఏర్పడి దళితుల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్నదన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం, ఎస్సీ, ఎస్టీ కమిషన్, పున్నయ్య కమిషన్ సిఫార్సులను దళిత వాడలకు రెండు ఎకరాల స్మశాన స్థలం జీవో, ఉచిత విద్యుత్ వంటి అనేక విజయాలు సాధించిందన్నారు. ప్రస్తుతం భారత రాజ్యాంగం పరిరక్షణ, ప్రభుత్వ సంస్థలను కాపాడుకోవడం, ప్రజాస్వామ్యాన్ని, లౌకిక తత్వాన్ని, సామాజిక న్యాయాన్ని కాపాడుకునేందుకు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో బిజెపి అధికాంంలోకి వచ్చిన తర్వాత దళిత, గిరిజనులపై దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో పూలే, అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రజల్ని చైతన్యవంతం చేసేందుకు కేవీపీఎస్ కృషి చేస్తున్నదన్నారు. ఏప్రిల్ మాసమంతా మహనీయుల మాసంగా జరుపుతున్నామన్నారు. అంబేద్కర్, పూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 28న మెదక్ పట్టణంలో దళిత కళాకారులు కవులు రచయితలతో సాంస్కృతిక ఉత్సవాలు అంబేద్కర్, పూలే జాతర నిర్వహిస్తున్నామని తెలిపారు. జాతర జయప్రదనికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ నాయకులు ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నిర్మూలనకే కంటి వెలుగు



నవతెలంగాణ-నర్సాపూర్

సంపూర్ణ అంధత్వ నిర్మూలనకే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఒకటో వార్డు కౌన్సిలర్ డి.అశోక్ గౌడ్ అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని జగన్నతరావు కాలనీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది కాలనీవాసులు ఉన్నారు.

ఆరోగ్యంగా ఉండడానికి చిరుధాన్యాలు దోహదం



నవతెలంగాణ-మిరు దొడ్డి

ఆరోగ్యంగా ఉండడానికి చిరుధాన్యాలు ఎంతగానో ఉపయోగ పడతాయని జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ అన్నారు. సోమవారం అక్బురుపేట బొంపల్లి మండలం భూంపల్లి గ్రామం రైతు వేదిక భవనములో పోషణ పక్షం సెక్టార్ లెవల్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. షెడ్యూల్ లో భాగంగా డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ఐసిడియస్, సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ 20మార్చి- 3ఏప్రిల్ వరకు దుబ్బాక ప్రాజెక్టు పరిధిలోని ప్రతి అంగన్వాడీ గ్రామ స్థాయిలో పోషణ పక్షం ప్రోగ్రాములు నిర్వహిస్తూ పోషకాహార విలువలతో కూడిన ఆహార పదార్థాలు, చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అంగన్వాడి కేంద్రాలు లో అవగాహన కల్పించారు. సరైన పోషణ- ఆరోగ్య తెలంగాణబిపోషణ లోపం ఏ ఊరిలో కనిపించకూడదు అనే నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ సాయి తేజస్విని , పోషన్ జిల్లా కో ఆర్డినేటర్ వెంకట ప్రసాద్ ,దుబ్బాక పోషన్ అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్ శ్యాంసన్, సెక్టార్ సూపర్ వైసర్ విజయలక్ష్మి ,హెల్త్ సూపర్ వైసర్ బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4

సిద్దిపేట

మంగళవారం 4 ఏప్రిల్ 2023



ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మికిరణ్



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అధికారి లక్ష్మి కిరణ్ అన్నారు. సోమవారం కొండపాకలోని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంపై నమ్మకంతో జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కారానికి ప్రజావాణి కి వస్తారని, అంతే నమ్మకంగా అర్జిదారుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తే వారికి న్యాయం చేసిన వాళ్లం అవుతామని తెలిపారు. ప్రజావాణిలో భూసంబంధిత, రెండు పడక గదుల ఇళ్లు, ఆసరా పింఛన్లు ఇతర మొత్తం కలపి దరఖాస్తులు 63 స్వీకరించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

స్మశానవాటికలను కాపాడాలని వినతి



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు లో ముస్లిం, మైనారిటీలకు సంబంధించిన వక్ఫ్, ఖబరస్థాన్, స్మశానవాటిక స్థలాలు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని సోమవారం సిద్దిపేట కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. స్మశాన వాటిక భూములను కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. స్పందించిన అధికారులు విచారణ చేపడతామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటి నంగునూరు అధ్యక్షుడు గులాం దస్తగిరి, రహీం పాషా, అబ్దుల్ జహీర్, సిరాజ్, మజహార్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఓరుగంటి పరామర్శ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని పోతారం గ్రామానికి చెందిన బోయిని రాజ్ కుమార్ ఇటీవల మృతి చెందగా ఆదివారం రాత్రి రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యులు ప్రజా సంఘాల నాయకులతో కలిసి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పెద్దోల్ల శ్రీనివాస్, చింతకింది పర్శరాం, వడ్లూరీ పర్శరాం, విశ్రాంత ఉపాధ్యాయుడు భూట్ల సూర్య ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రం లోని శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయాన్ని ఎమ్మెల్సీ కూర,రఘోత్తం రెడ్డి సందర్శించి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్సీ తెలిపారు. ఉపాధ్యాయులు అయన వెంట పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని కూటిగల్ గ్రామానికి చెందిన సిరిమల్ల శ్రీనివాస్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి సర్పంచ్ దోమ బాలమణి బాలకృష్ణలు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి సిరిమల్ల శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్‌లో చికిత్స కోసం అయినా ఖర్చును జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. వెంటనే ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుండి 60 వేల రూపాయలను చెక్కును మంజూరు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఎంపీపీ బదిపడిగా కృష్ణారెడ్డి ల ఆదేశాల మేరకు బాధితుని ఇంటికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించినట్లు ఆయన తెలిపారు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీరాముల సత్తయ్య శ్రీనివాస్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

గజ్వేల్‌లో ఘనంగా ఛత్రపతి శివాజీ వర్ధంతి



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 11వ వార్డ్ కౌన్సిలర్ చందన రవీందర్, భగత్ యూత్ అధ్యక్షులు పిట్ల కుమార్, యూత్ సభ్యులు బాల్ కుమార్, నాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీటీఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులుగా కాసర్ల లింగారెడ్డి

నవతెలంగాణ - సిద్దిపేట

తెలంగాణ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులుగా కాసర్ల లింగారెడ్డిని నియమించినట్లు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈవీఎస్ ఆర్ కృష్ణారావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా పిట్ల రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా యాదనేని సిద్దులు, ఆర్గనైజర్‌గా దేవేందర్, జాయింట్ సెక్రటరీగా గుగ్గీ శంకర్ బాబుని ఎన్నుకున్నట్లు తెలిపారు.

నిరాశ్రయుల ఆశ్రమంలో నిరుపేదలకు అన్నదానం



నవతెలంగాణ - సిద్దిపేట

వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ యాద శ్రీనివాస్-వాసవి కూతురు వైష్ణవి పుట్టిన రోజు సంద ర్భంగా వారి సహకారంతో నిరాశ్రయుల ఆశ్రమంలో నిరుపేదలకు అన్నదానంచేసినట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. తొడుపునూరి కృష్ణవేణి, ఆరవపల్లి హరికిరణ్, కార్యదర్శులు చకిలం రవి, కొమరవెల్లి కల్పన, ట్రెజరర్ తిమ్మిశెట్టి విజయలక్ష్మి, పీఆర్వో అయిత శంకర్, పొద్దుటూరి విజయకుమార్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం











నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని బాలికల, బాలుర ప్రభుత్వోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో సోమవారం పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. ఎంఈఓ పావని పర్యవేక్షణలో పది పరీక్షలకు హజరయ్యే విద్యార్థులను సిబ్బంది తనిఖీలు నిర్వహించారు.పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విధాలుగా ఏర్పాట్లు పూర్తి చేశామని, 347 మంది విద్యార్థులు పరీక్షలకు హజరైయ్యారని ఎంఈఓ పావని తెలిపారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. విద్యార్థులు ఉదయం తొమ్మిది గంటలకు పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్నారు. విద్యార్థులు నకలు చిట్టీలు తీసుకెళ్లకుండా ఉపాధ్యాయులు పరిశీలించి పరీక్ష కేంద్రాలలోకి అనుమతించారు. హుస్నాబాద్ మండలంలోని నాలుగు సెంటర్ లలో 100 శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు మండల విద్యా ధికారి టి దేశిరెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 219 మంది, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 220 మంది, మోడల్ స్కూల్ లో 240మంది, సెయింట్ జోసెఫ్ పాఠశాలలో 171 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని మూడు పదోతరగతి పరీక్ష కేంద్రాలను రాజగోపాల్ పేట ఎస్ఐ ఎల్.రాజు గౌడ్ సోమవారం సందర్శించారు. రాజగోపాలపేట ఉన్నత పాఠశాల, నంగునూరు ఉన్నత పాఠశాల, అక్కెనపల్లి మెడల్ స్కూల్ న సందర్శించి పరీక్ష జరుగుతున్న సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. మొదటి రోజు జరిగిన తెలుగు పరీక్షకు మూడు పరీక్షా కేంద్రాల్లో 387 మంది విద్యార్థులకు వంద శాతం హాజరైనట్లు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి తెలిపారు. పరీక్షా సమయాలలో బస్సులు లేకపోవడంతో వారి పిల్లలను ప్రైవేట్ వాహనాల్లో పరీక్షా కేంద్రానికి పంపించినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు.

నవతెలంగాణ - సిద్దిపేట

పదోతరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 84 సెంటర్లలో విద్యార్థులు పరీక్షలను రాశారు. మొదటి రోజు ప్రథమ భాష సంబంధించి 14183 మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను 14, 174 మంది విద్యార్థులు హాజరైనారు. 09 మంది విద్యార్థులు గైరాజరైనారు.

99.93 శాతం విద్యార్థుల హాజరయ్యారు. ముగ్గురు ప్రైవేట్ విద్యార్థులు గైరాజరయ్యారు. 29 పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ పరిశీలించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. డిసిపి మహేందర్ పలు కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలుపరిచారు.

నవతెలంగాణ-మర్కుక్

మండలంలో పాములపర్తి, మర్కుక్, చేబర్తి, దామరకుంట, కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాల ఉండగా వీటిలో 229 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇందుకు గాను మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 120, మంది,పాములపర్తి109 మంది విద్యార్థులకు 2 సెంటర్లు ఏర్పాటు చేశారు. విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఎంఈవో ఉదయ బాస్కర్ రెడ్డి తెలిపారు.

నవతెలంగాణ-తొగుట

పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం మండలంలో 294 మంది విద్యార్థుల కోసం అధికారులు తొగుట ఉన్నత పాఠశాల, టియెస్ డబ్ల్యూఆర్ఎస్ బాలికల పాఠ శాలలో 2 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొదటి రోజు తొగుట లో 142 మంది టియెస్ డబ్ల్యూ ఆర్ఎస్ లో 152 మొత్తం విద్యార్థులు హాజరయ్యారు.ఈ పరీక్ష కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ సత్తు యాదవరెడ్డి పరిశీలించారు.

నవ తెలంగాణ-మెదక్‌డెస్క్

పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. వర్గల్ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలకు చెందిన 690 పదో తరగతి విద్యార్థులు ఉన్నారు. వీరిలో 688 మంది పరీక్షకు హారయ్యారని మండల విద్య అధికారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మండలంలోని నెంటూర్, గౌరారం, వర్గల్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో పరిక్ష కేంద్రాలు ఏర్పాటు చేసామాని, ప్రతి పరిక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోకుండా పూర్తి ఏర్పాట్లు చేసామాని అన్నారు. విద్యార్థులు భయం వీడి ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు తీసుకురావాలని కోరారు.

నేనే గజ్వేల్‌కు వస్తున్న

- ఈ నెల 25న గజ్వేల్‌లో కాంగ్రెస్ నిరుద్యోగ గర్జన
- అదేరోజు గజ్వేల్ అసెంబ్లీకి కాంగ్రెస్ అభ్యర్థి పేరు ప్రకటన



నవతెలంగాణ- గజ్వేల్

నేనే గజ్వేల్‌కు టీపీసీసీ అధ్యక్ష హెూదాలో రెండోసారి వస్తున్నానని, నాయకులు, కార్యకర్తలు కదిలి రావాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రెండు రోజుల క్రితమే సమాచారమిచ్చిన ట్లు తెలిసింది. ఈ నెల 25న గజ్వేల్ పట్టణంలో నిరుద్యోగ గర్జన ఏర్పాటు చేయాలని ఏఐసీసీ ప్రతిపాదనను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మాణిక్ ఠాగూర్ ఆదివారం గాంధీభవన్లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డితో పాటు పార్టీ సీనియర్లతో నిర్వహించిన సమావేశంలో ప్రతిపాదించారు. ఇటీవల జరిగిన పేపర్ లీకేజీ నేపథ్యంలో నిరుద్యోగ గర్జనను ఏర్పాటు చేయాలని ఏఐసీసీ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ముందుగా ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల రామారావు నియోజకవర్గం సిరిసిల్లలో ఏర్పాటు చేయాలని చర్చకు వచ్చినప్పటికీ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాత్రం ముఖ్యమంత్రి ఇలాకాలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదన పెట్టడంతో ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి నియోజకవర్గం కేంద్రంలో ఇది రెండో సభ. మొదటగా దళిత గిరిజన ఆత్మగౌరవ సభను గజ్వేల్‌లోనే ఏర్పాటు చేశారు. పార్టీ నాయకత్వం రేవంత్ రెడ్డికి ఇచ్చిన తొలి సభ గజ్వేల్ లోనే ఏర్పాటు చేయగా సక్సెస్ అయింది. పేపర్ లీకేజీ నేపథ్యంలో నిరుద్యోగ గర్జన ఏర్పాటు చేయాలని ఆలోచనతో గజ్వేల్ లో ఏర్పాటుచేసి కార్యక్రమానికి లక్షకు పైగా నిరుద్యోగులను రప్పించే ప్రయత్నం చేయాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్లు నిర్ణయించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగులను సమీకరించి సభను ఏర్పాటు చేయాలని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి పూర్తి బాధ్యత ఇచ్చారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న 10 నియోజకవర్గాల్లో పార్టీ ఇన్చార్జి తో త్వరలోనే పిసిసి అధ్యక్షులు సమావేశమై అవకాశం ఉంది. దళిత గిరిజన ఆత్మగౌరవ సభ కన్నా నిరుద్యోగ గర్జన భారీ స్థాయిలో ఉండాలని భావిస్తున్నారు. సెప్టెంబర్ లేదా అక్టోబర్లో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని భావిస్తున్న నేపథ్యంలో నిరుద్యోగ గర్జన ఎన్నికల శంఖారావంగా మారాలని పార్టీ అధిష్టానం భావించి గజ్వేల్ నుండి కాంగ్రెస్ గళం వినిపించాలని ప్రత్యేక దృష్టి పెట్టింది. నిరుద్యోగ గర్జన సభ ఏర్పాట్లు చూసినందుకు త్వరలోనే గజ్వేల్‌లో రేవంత్ రెడ్డి బృందం రంగంలో దిగనున్న పార్టీ వర్గాలు చెప్పాయి. గజ్వేల్‌లో ఈ నెల 25న నిర్వహించే నిరుద్యోగ గర్జన సభలోనే 2023 సాధారణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ అభ్యర్థి పేరును ప్రతిపాదన లేదా ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇందులో ఏఐసీసీ 4 పేర్లు చేర్చాలని రాష్ట్ర కమిటీ సూచించినట్లు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తున్నందున బలమైన నేతలు రంగంలో దించాలని పార్టీ అధిష్టానం భావిస్తుంది. ఇందులో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ డెలిగేట్ మాదాటి జస్వంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కూతురు అంక్షయ రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తుంది.

కోహెడ మండలంలో బలగం ట్రెండ్

- మానవీయ విలువలను పెంపొందిస్తున్న సినిమా బలగం
- కార్యకర్తలే నా బలగం అంటూ ఎమ్మెల్యే సతీష్‌కుమార్







నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండలంలో మైసంపల్లి, బస్వాపూర్, చెంచల్‌చెర్వుపల్లి, కూరెళ్ళ, తంగళ్ళపల్లి, రాంచంద్రాపూర్, నాగసముద్రాల గ్రామాలలో ప్రొజెక్టర్లతో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, రాజకీయ ఉత్సాహవంతులైన యువకులు బలగం సినిమాను గ్రామస్తుల చెంతకు చేర్చారు. తెలంగాణ పల్లెలలో జరిగిన తీరును కళ్లకు కట్టినట్లు చూపించారు. సినిమాలోని పాత్రలు ప్రతి ఒక్కరిని తమ పాత్రే అనే చందంగా ఆకర్షిస్తుండడంతో చిన్న పెద్ద తేడా లేకుండా చూసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. సంప్రదాయ జీవనం, మానవ సంబంధాలు విచ్ఛిన్నమైనపుడు వ్యక్తులు సామాజిక, సంస్కృతిక పరిసరాలలో ఎలా ప్రవర్తిస్తారో ఈ చిత్రంతో డైరెక్టర్ వేణు చక్కగా వివరించారు. చిన్న చిన్న తగాదాలతో దూరమవుతున్న కుంటుంబ సభ్యులు సరికాదని అర్థం చేసుకునేందుకు మంచి సినిమా ప్రజాఆదరణను పొందుతోంది. పల్లె వాకిట్లో బలగం ట్రెండ్ నడుస్తుందని చెప్పవచ్చు. మండలంలోని మైసంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పోలవేని కుమారస్వామి, బస్వాపూర్ గ్రామంలో హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు, చెంచల్‌చెర్వుపల్లి గ్రామంలో సర్పంచ్ భీంరెడ్డి సత్యవతి రాజిరెడ్డి, కూరెళ్ళ గ్రామంలో సర్పంచ్ గాజుల రమేష్, తంగళ్ళపల్లి గ్రామంలో సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్, నాగసముద్రాల గ్రామంలో సర్పంచ్ తైదల రవీందర్, రాంచంద్రాపూర్ గ్రామంలో కక్కెర్ల దామోదర్‌గౌడ్‌లు ఇప్పటికే ఆయా గ్రామాలలో బలగం సినిమాను చూపించారు. హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ కార్యకర్తలే నా బలగం పోస్టర్‌తో వాట్సప్, ఫెస్‌బుక్ లాంటి సామాజిక మాధ్యమాలలో చెక్కర్లుకొడుతోంది.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో సర్పంచ్ తోడేటి రమేష్ బలగం సినిమాను గ్రామస్తులకు ప్రొజెక్టర్ ద్వారా చూపించారు. బలగం సినిమా ద్వారా బంధాలు, బంధుత్వాలు ప్రేమానురాగాలు, పల్లె సంస్కృతి, సంప్రదాయాల తీరు ఉండటంతో పల్లె ప్రజల చేత కంటతడి పెట్టించింది. ప్రజలంతా సినిమా ఇష్టంతో చూశారు. బలగం సినిమా పల్లె సంప్రదాయాలకు అనుగుణంగా ఉందని గ్రామంలో సినిమాను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శన చేశామని సర్పంచ్ రమేష్ తెలిపారు.

రెడ్డి ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



నవతెలంగాణ-తొగుట

రెడ్డి ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కాన్గల్ గ్రామంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు బాపురెడ్డితో కలిసి ఆత్మీయ సమ్మేళనం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8 వ తేదీన జరిగే రెడ్డి ఆత్మీయ సమ్మేళనం విజయ వంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బ్రహ్మానంద రెడ్డి, కొండల్ రెడ్డి,అంజి రెడ్డి,రమణ రెడ్డి, రాజేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఎలేందేర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో మహిళకు సుఖప్రసవం చేసిన సిబ్బంది



నవతెలంగాణ జగదేవపూర్

పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి 108 సిబ్బంది సుఖప్రసవం చేసిన సంఘటన మండలం పరిదిలోని జంగంరెడ్డి పల్లి లో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లింగారెడ్డిగూడెం కు చెందిన పసుపుల మహేష్ అతని భార్య బండ పని నిమిత్తం కూలి కోసం జంగంరెడ్డిపల్లి లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. సోమవారం గర్భిణి పసుపుల మౌనిక(22)కు పురిటి నొప్పులు ప్రారంభం అవ్వడంతో ఆమె భర్త మహేష్ 108కి సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న జగదేపూర్ 108 సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని మౌనికని దవాఖానకు తరలించే క్రమంలో మార్గమధ్యంలో నొప్పులు ఎక్కువ కావడంతో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ జోగు ఆరోగ్యం, పైలట్ సుధాకర్‌ని వాహనం పక్కకి ఆపమని చెప్పారు. ఆర్ సి పి డాక్టర్ శ్రీకాంత్ సహాయంతో సుఖ ప్రసావం చేయగా మౌనిక ఆడపిల్లకు జన్మనిచ్చింది. సుఖప్రసవం చేసిన అబులెన్సు సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తల్లి బిడ్డ మెరుగైన వైద్యం కోసం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముఖ్యంగా ఎలాంటి ఆపదలోనైనా ముందుండే 108 ని ఉపయోగించుకోవాలని జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ సలీం జిల్లా మెడికల్ ఎగ్జిక్యూటివ్ జంపాల కుమారస్వామి సిబ్బందిని అభినందిచారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని చేర్యాల ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత అన్నారు. సోమవారం మద్దూరు మండల కేంద్రంలో తో పాటు రేబర్తి గ్రామంలో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ పోషన్ పక్షం నిర్వహించారు. రేబర్తి గ్రామంలో స్వస్తిబాలక్ కింద అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు సర్టిఫికెట్లు అందించినట్లు పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ లు బేజారి యాకమ్మ పబ్బతి దుర్గలత బోయిని భాగ్యమ్మ గజ్జల మౌనిక తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ పల్లోటి యాజమాన్యంపై చర్యలు చేపట్టాలి

- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సాయికృష్ణ డిమాండ్



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని రేగులపల్లి గ్రామంలోని సెయింట్ విన్సెంట్ పల్లోటీ ప్రయివేట్ పాఠశాల విద్యార్థులను తమ స్వగృహాలకు తరలించే బస్ డ్రైవర్ నిర్లక్ష్యంగానే ప్రమాదానికి గురైయ్యిందని, ప్రమాదానికి కారకమైన పాఠశాల యాజమాన్యంపై అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బొమ్మిడి సాయిక్రిష్ణ సోమవారం డిమాండ్ చేశారు. బస్ నిర్వహణలో పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విద్యాశాఖ,రోడ్డు రవాణ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి నిబంధన ప్రకారం చర్యలు చేపట్టాలని సాయికృష్ణ కోరారు.

దొడ్డి కొమురయ్య నేటి తరానికి ఆదర్శం



నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయుడని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి మీస సత్యనారాయణ,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, కురుమ సంఘం మండల అధ్యక్షులు శెవల్ల రాజయ్య అన్నారు. దొడ్డి కొమురయ్య 96వ జయంతిని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలోని అంగడి బజారులో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య ముందుండి నడిచారని, నిజాం రజాకార్ల ఆగడాలు, అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడి రజాకార్ల తుపాకీ తూటాలకు నేలకొరిగిన గొప్ప వీరుడు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. దొడ్డి కొమురయ్య సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని, ట్యాంక్ బండుపై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి సుందరీకరణ చేయాలని పేర్కొన్నారు. కొమురయ్య పోరాటాన్ని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు మీస పార్వతి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, గూడెపు సుదర్శన్, బండారి సిద్దులు, బీర్ల అయ్యాలం, సకినాల బాలరాజు, ఎండీ. జహులామద్దీన్, బండారి రాజు, కర్రె ఆంజనేయులు, బియ్య బాలరాజు, సిద్దిరాం భద్రయ్య,బీర్ల యాదయ్య, రాములు, బోడపట్ల రాజు, ఐలయ్య కనకయ్య, నర్సయ్యమహేష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

అనగదొక్కబడిన తెలంగాణ ప్రజల భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తన ప్రాణాలను అర్పించి అమరుడై ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిన గొప్ప తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మి కిరణ్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా సోమవారం కొండపాకలోని కలెక్టర్ కార్యాలయంలో వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొమురయ్య జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ జిల్లా అధికారులతో కలిసి దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ముందు వరసలో నిలిచి అనగదొక్కబడిన తెలంగాణ ప్రజల భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం విరోచితంగా పోరాడి తన ప్రాణాలను అర్పించి ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన గొప్ప తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని ఆయన ఆశయ సాధన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా బీసీ అభివృద్ధి అధికారి మురళి, కలెక్టరేట్ ఏవో రెహమాన్, బిసి సంఘాల నాయకులు ప్రభాకర్, మురళికృష్ణ,ఉమేష్ యాదవ్, ఎల్లం, నరేందర్, శ్రీనివాస్ యాదవ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడుకలు సోమవారం నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామ చౌరస్తాలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కురుమ సంఘం జిల్లా నాయకులు, ఎంపీటీసీ బెదురు తిరుపతి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య స్ఫూర్తిగా ముందుకు పోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నందున సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.



నవతెలంగాణ-తొగుట

దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహించామని మండల కుర్మ సంఘం అధ్యక్షుడు దేవునూరి పోచయ్య తెలిపారు. సోమవారం ఎల్లారెడ్డిపేట గ్రామంలో కుర్మ సంఘం కమ్యూనిటీ భవనం వద్ద దొడ్డి కొమురయ్య చిత్ర పఠానికి పూల మాల వేసి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో కుర్మ సంఘం సభ్యులు బైతి స్వామి, దేవునురి అశోక్,కనికి పెద్ద స్వామి, శ్రీనివాస్, పర్షరాములు, ప్రవీణ్, స్వామి,రాజు, రమేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో దొడ్డు కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్ ఐ లు జిల్లా జగదీశ్వర్ విజయ్ కుమార్ మద్దూరు కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది కురుమ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

బొక్కస్‌గావ్‌లో కొనసాగుతున్న కంటివెలుగు



నవతెలంగాణ-కల్హేర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వరంలాంటిదని సిర్గాపూర్ ఎంపీడీవో సుజాత అన్నారు. ఆమె సోమవారం సిర్గాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని బొక్కస్ గావ్ గ్రామంలో రెండు రోజులుగా కొనసాగుతున్న కంటి వెలుగు క్యాంపును శిబిరాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రిజిస్ట్రేషన్ మరియు కంటి పరీక్షలు నిర్వహించే విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సిర్గాపూర్ మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్.క్యాంపు మెడికల్ ఆఫీసర్ అరవింద్, ఆర్థమార్టిస్ట్ సరిత, ఎంపిహెచ్ఏ మేల్ రామ్ చందర్, ఏఎన్ఎంలు కృష్ణవేణి, రామలక్ష్మి. క్యాంపు డీఈవో ప్రవీణ్ శేఖర్. ఆశ కార్యకర్తలు లక్ష్మీ.కళావతి.స్వప్న. అంగన్వాడీ కార్యకర్తలు సంగీత .తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి పొలంలోరి దూసుకెళ్లిన బస్సు

సురక్షితంగా బయటపడ్డ 40 మంది విద్యార్థులు



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని స్మశానవాటిక సమీపంలో సోమవారం బెజ్జంకి మండలంలోని రేగులపల్లి గ్రామంలో గల సెయింట్ విన్‌సెంట్ పల్లోటి పాఠశాల బస్సు అదుపుతప్పి వరిలోకి దూసుకెళ్లిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... శనిగరం నుంచి కోహెడకు విద్యార్థులను తీసుకొస్తున్న సమయంలో స్మశాన వాటికకు దగ్గరలో అదుపుతప్పి బస్సు ఒక్కసారిగా బావి పక్కనుంచి వరి చేనులోకి వెళ్లింది. అటుగా వెళ్తున్న యువకులు గమనించి విద్యార్థులను కిందకు దించారు. బస్సులో సుమారు 40 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులు ఉన్న బస్సు అజాగ్రత్తగా నడపడమేంటని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. పక్కనే బావి ఉండడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ నరేందర్‌రెడ్డి తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఇంత కృషి చేస్తోందని ఎంపీపీ లకవత్ మానస అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలంలోని జిల్లాల గడ్డ గ్రామంలో రూ.10 లక్షల సి సి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లావుడ్య వీరన్న, వార్డ్ సభ్యులు కనకయ్య, పైడి,మహేందర్ , వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాలు సద్వినియం చేసుకోవాలి



నవతెలంగాణ - సిద్దిపేట

కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. పట్టణ 42 వ వార్డులో రెండవ దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని కౌన్సిలర్ కాటం శోభరాణి-రఘురాం తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, మున్సిపల్ అధికారులు, వైద్య అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కళారంగంలో దామరకుంట గ్రామవాసికి మహానంది పురస్కారం



నవతెలంగాణ-మర్కుక్

హైదరాబాదులోని త్యాగరాయ కళా భవనంలో నిర్వహించిన తెలుగు వెలుగు సాహితీ మహోత్సవంలో ఉత్తమ కళారంగంలో దామరకుంట గ్రామానికి చెందిన వాకిట్ల శంకర్‌కు మహానంది అవార్డును ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ శ్రీ పోతేజు రాజు కుమార్, కమిటీ సభ్యుల చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. కళాకారులను ప్రోత్సహిస్తూ, అవార్డులు ప్రదానం చేసిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఓదార్పు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గుండారం గ్రామానికి చెందిన తపాలశాఖ విశ్రాంత ఉద్యోగి గాజర్ల బాలయ్య ఇటీవల మృతి చెందగా సోమవారం మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యుడు ఓరుగంటి మృతుని గృహన్ని సందర్శించారు. మృతుడు బాలయ్య చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుని కుమారుడు పాఠశాల విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గాజర్ల రమేశ్‌ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

తోటపల్లి ప్రాథమిక పాఠశాలలో వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు సోమవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్య నేర్చుకొని విద్యార్థులు తమ ప్రతిభ కనబరచాలని సర్పంచ్ పోలవేణి లత సూచించారు ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ పోషవేణి సంపత్, ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి, ఉపాధ్యాయులు గాంధీ, ఆనందం, పోచవేణి రాధిక, స్కూల్ ఎస్ఎంసి కో ఆప్షన్ మెంబర్ బంక చందు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన ఎస్-ఎస్‌సీ పరీక్షలు



నవతెలంగాణ -మద్దూరు

మద్దూరు దూల్మిట్ట మండల కేంద్రాలలో ఎస్ ఎస్ సి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు ఎంఈవో మొగుళ్ళ నరసింహారెడ్డి సోమవారం విలేకరుల తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఒక అరగంట ముందే చేరుకొని ప్రశాంతంగా పరీక్షలు రాసినట్లు ఆయన తెలిపారు

ఆన్ లైన్ సైబర్ మోసాలపై అవగాహన



నవతెలంగాణ -హుస్నాబాద్ రూరల్

ఆన్ లైన్ సెషన్ లో ఉండే ఐదు రకాల సైబర్ నేరాలపై సోమవారం పోతారం ఎస్ గ్రామంలోని మహాత్మ గాంధీ జ్యోతిరావు పూలే సోషల్ రెసిడెన్షియల్ స్కూల్ లో షీ టీమ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ షీటీం ఇంచార్జ్ ఏఎస్ఐ మల్లేశం మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి తమ తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. టెక్నాలజీ ద్వారా లాభం నష్టం రెండూ ఉంటాయని ,మంచి చెడు మనిషి విచక్షణ మీద ఆధారపడి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజ , కానిస్టేబుల్ రజిత, దుడియానాయక్ పాల్గొన్నారు.

సమష్టిగా పనిచేయటంతో అవార్డులు

- మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్
- మర్కుక్ లో సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-మర్కుక్

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయటం ద్వారానే గ్రామాలకు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులు వచ్చాయని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మర్కుక్ ఎస్సీ ఫంక్షన్‌హాల్‌లో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్వసభ్య సమావేశం దృష్టికి వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించి సభ గౌరవాన్ని కాపాడుతూ, అధికారిలు జవాబుదారీగా ఉండాలన్నారు. వివిధ శాఖల అధికారులు వారి వారి శాఖల నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని సర్వేయర్ సరిగ్గా పని చేడం లేదని సంబంధిత అధికారులకు చెప్పిన ఫలితం లేకుండా పోయిందన్నారు. మండలంలోని చెరువులు అన్యాక్రాతానికి గురైతున్నయని, వాటిని సర్వే నిర్వహించి, హద్దులు గుర్తించాలన్నారు. గ్రామాలలో చెరువులు ఎండిపోయాయి. బోరు బావులు నీళ్ల పోయకపోవటంతో పొట్ట దశలో వరి చేన్లు ఎండిపోతున్నాయని, చెరువులను నింపాలని అన్నారు. మండలంలో అధికారుల పరిపాలన కొనసాగుతుందని, ప్రజాప్రతినిధులకు గౌవరవం లేకుండా పోయిందని, ఉత్సవ విగ్రహాలుగా చూస్తున్నరని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడివో ప్రవీణ్,జడ్పీటీసీ యెంబరి మంగమ్మ, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,ఎంపీటీసిల ఫోరం మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్,ఎంపీటీసిలు, చైతన్య, ధనలక్ష్మి,తుమ్మల లక్ష్మీ నర్సమ్మ, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు అప్పాల ప్రవీణ్ కుమార్, సర్పంచులు అచ్చంగారి భాస్కర్,నర్సింలు,ప్రవీణ్,, గాయిత్రి,మెతుకు మంజుల,మాధవి,మంజుల,వివిధ శాఖల అదికారులు నాగేందర్ రెడ్డి,వివిధ శాఖల ఏఈలు తిర్మల్ రెడ్డి,సుదీర్,అభిలాష్,పాషా,ఐకెపీ ఏపీఎం ఆనంద్,ఉద్యానవన అదికారి సౌమ్య, ఎంపీవో రాజలింగం,ఈసి రాజు,ఆర్ఐ హరిశ్,నర్సింలు,,ఐసిడిఎస్ సూపర్ వేజర్ దుబేరా, ఫారెస్ట్ ఆఫీసర్ జ్యోతి, మధర, సిబ్బంది ప్రభాకర్, జగన్, తదితరులున్నారు.

విద్యుత్ హెల్పర్‌కు మెరుగైన వైద్యం అందించాలి



నవతెలంగాణ-తొగుట

విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం గ్రామ పంచాయతీ విద్యుత్ హెల్పర్ కు ప్రాణాపాయం ఏర్పడిందని పలువురు ఆరోపిస్తున్నారు. సోమవారం ఉద యం పెద్ద మాసాన్ పల్లి విద్యుత్ పిడర్ జంపర్ వేయాలని బండారుపల్లి గ్రామ విద్యుత్ హెల్పర్ బుచ క్క మహేందర్ ను తీసుకొచ్చిన సిబ్బంది కరెంట్ నిలిపివేయడం మరిచిపోవడంతో షాక్ గురైననట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మెట్టు సబ్ స్టేషన్ వద్ద గల పాపిరెడ్డి వ్యవసాయ పొలం వద్దకు విద్యుత్ సిబ్బంది హెల్పర్ ను తీసుకు వచ్చాడని తెలిపారు.కరెంట్ సరఫరా నిలిపివేసామని తెలప డంతో మహేందర్ జంపర్ వేయడానికి స్తంభం ఎక్కినట్లు చెప్పారు.జంపర్ వేయడానికి ప్రయత్ని స్తుండగా విద్యుత్ సరఫరా జరగడంతో అక్కడే స్తంభంపై వేలాడాడు.చుట్టూ పక్కల వారు కరెంటు సరఫరా నిలిపి వేసి ట్రాక్టర్ ట్రాలీని హైడ్రాలిక్ పైకి లేపి అతన్ని కిందికి దించారని అన్నారు. ప్రమాదంలో గాయపడిన మహేందర్ ను సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ లోని ఉస్మాని యా ఆసుపత్రి తరలించినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న సర్పం చ్ కుంభం శారదా రఘోత్తము రెడ్డి ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లి మహేందర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని సర్పంచ్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంట నే స్పందించిన ఎంపీ ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో మాట్లాడి మహేందర్ కు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

లోక కల్యాణార్థం లక్ష హనుమాన్ చాలీసా పారాయణం



నవతెలంగాణ- గజ్వేల్

హనుమాన్ విజయోత్సవం నాటికి లక్ష హనుమాన్ చాలీసా పూర్తి చేయాలని సంకల్పంతో సోమవారం గజ్వేల్ పట్టణంలో శ్రీరామ కోటి భక్త సమాజం ఆధ్వర్యంలో కృష్ణాలయంలోని రామాలయంలో పారాయణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో హనుమాన్ చాలీసాను సామూహికంగా పారాయణం చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న చాలీసా పారాయణ మహా యజ్ఞంలో అందరూ బాగా స్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో కృష్ణాలయం అధ్యక్షులు ఎలగందుల రాంచంద్రం, ఉప్పల వెంకటేశం, దూబకుంట మైత్రాములు, అంతునూరి శివకుమార్, అత్తెల్లి లక్ష్మయ్య ఉప్పల మధుసూదన్, సుందర సత్సంగ సభ్యులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యవంతమైన జీవనం



నవతెలంగాణ రాయపోల్

గర్భిణులు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యానికి చిరుధాన్యాలు ఎంతో మేలని, సమతుల పౌష్టికాహారం తీసుకుంటే పండంటి బిడ్డకు జన్మనిస్తారని ఐసీడీఎస్ సూపర్వైజర్ షబానా అన్నారు. సోమవారం రాయపోల్ మండలంలోని సయ్యద్ నగర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో సెక్టార్ సమావేశంలో చిరుధాన్యాలు పై గర్భిణీ, బాలింత మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామూలు మహిళల కంటే గర్భిణీ, బాలింత మహిళలకు సమతుల పౌష్టికాహారం అవసరమని అందుకోసమే ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో పాలు, గుడ్లు, మాంసాకృతులు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, పప్పు వంటి సమతుల పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా వైద్యుల సూచన మేరకు అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీ మహిళలు తీసుకున్నట్లయితే పండంటి బిడ్డకు జన్మనిస్తారన్నారు. అలాగే ఐదు సంవత్సరాలలోపు చిన్నారులు, బాలింతలు కూడా ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారాన్ని అందిస్తూ జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, కావున అంగన్వాడి కేంద్రాలను గర్భిణీ, బాలింత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, అంగన్వాడి టీచర్లు, గర్భిణీ,బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చలి వేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-తొగుట

రోజు రోజు కు పెరుగుతున్న ఎండ తాపానికి ప్రజల దాహం తీర్చేందుకి చలి వేంద్రం ప్రారంభించడం శుభ పరిణామమని యెస్ఐ కరుణాకర్ రెడ్డి, ఇంచార్జ్ తహశీల్దార్ మహమ్మద్ జహీర్ అన్నారు. సోమవారం మండల కేంద్రం తహశీల్దార్ కార్యాల యం వద్ద తుక్కాపూర్ గ్రామస్తులు ఉళ్లెంగల సాయికుమార్,చెరకు లక్ష్మారెడ్డి, లింగాల కృష్ణ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీతారామాంజనేయ చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా భవాని కలిగి ఉండాలని సూచించారు.ఎండలు తీవ్ర రూపం దాల్చుతున్న సందర్భంగా వారు ప్రజల దాహం తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోష కరమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బిక్కునూరు శ్రీశైలం,చిప్ప నరసింహులు,లింగా ల వెంకట్,కొల కనకయ్య గౌడ్,బర్రింకల స్వామి, మహేష్,పరుశరాములు తదితరు పాల్గొన్నారు.

పెంచిన ఇంటి పనులను తగ్గించాలని 21న వంటావార్పు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21న పట్టణ కేంద్రంలోని అంగడి బజారు చౌరస్తా వద్ద జేఏసీ ఆధ్వర్యంలో వంటావార్పు చేపడుతున్నట్లు జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ తెలిపారు. పట్టణ కేంద్రంలోని వాసవి గార్డెన్ లో ఆదివారంం జేఏసీ, అఖిలపక్షం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలని నాలుగు నెలల నుండి ఎన్నోసార్లు వినతి పత్రాలు, విజ్ఞప్తులు, రోడ్లెక్కి ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు, దీక్షలు చేస్తున్నప్పటికీ పాలకవర్గం, అధికార యంత్రాంగం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైన్నా పాలకవర్గం, అధికార యంత్రాంగం స్పందించి వ్యాపార వర్గాలు, ప్రజలతో నేరుగా చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జేపీసీ కో కన్వీనర్ పుర్మ ఆగంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మల్లిగారి యాదగిరి, మాజీ జడ్పీటీసీలు దాసరి కళావతి, కొమ్ము నర్సింగరావు, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తడక లింగం, ఇంటి పన్ను బాధితుల సంఘం అధ్యక్షుడు బద్దీపడగ నర్సింహా రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సీపీఎం పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, జేపీసీ, అఖిలపక్షం నాయకులు గూడ రాజిరెడ్డి, పుట్ట రాజు, సనవాల ప్రసాద్, రామగళ్ల నరేష్, బండి సుదర్శన్, మంద మల్లారెడ్డి, పిల్లి జాషువా, బండారి సిద్దులు, తాడెం వెంకట స్వామి, బండకింది అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు: దూల్మిట్ట మండలం లోని తోర్నాల గ్రామంలో కంటి వెలుగు రెండో విడత కార్య క్రమాన్ని మ ద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి సోమ వారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం కంటి వెలుగు కార్య క్రమాన్ని శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు కంటి వెలుగు మొదటి దశ విజ యవంతంగా పూర్తి కావ డంతో సీఎం కేసీఆర్ పేద ప్రజలకు కంటిచూపు అందిం చేందుకు రెండోదశ కంటి వెలుగు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకొని గ్రా మంలో ఉన్న ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొని ఉచితంగా అద్దాలు తీసుకో వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తా ళ్లపల్లి రాజమ్మ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి దూల్మిట్ట సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి బి ఆర్ ఎస్ మండల నాయకులు తాళ్లపల్లి బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం విజయవంతం చేయాలి



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రహీం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య అన్నారు. సోమవారం పాఠశాలలో వార్షికోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు.కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఏసీపీ రమేష్, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి బాలేషం గౌడ్, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నందిని, అమృతమ్మ, సంతోషి మాత, బాల్ రెడ్డి, చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో విలేజ్ హెల్పర్‌కు తీవ్ర గాయాలు



నవతెలంగాణ-తొగుట: విద్యుత్ షాక్‌తో విలేజ్ హెల్పర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని బండారుపల్లి గ్రామ పరిధిలో గల మెట్టు విద్యుత్ సబ్ స్టేషన్ లో చోటు చేసుకుంది. సోమవారం గ్రామస్తులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన విద్యుత్ హెల్పర్‌గా బుచక్క మహేందర్ (40) విధులు నిర్వహిస్తున్నాడు. ఉదయం మెట్టు సబ్ స్టేషన్‌లో పనులు ఉన్నాయని విద్యుత్ ఆపరేటర్ ఇంటికి వచ్చి హెల్పర్‌ను సబ్ స్టేషన్ కు తీసుక వెళ్లాడు. పనులు ప్రారంభించే ముందు ఎల్సీ తీసుకొని అర్తురాడ్లు వేసిన తరువాత రిపేర్ కోసం హెల్పర్ విద్యుత్ స్తంభంపైకి ఎక్కి విద్యుత్ షాక్ గురైయ్యాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయ పడ్డ మహేందర్ ను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రి కి తరలించా రు. మహేందర్ కు భార్య భాగ్యలక్ష్మి, కూతుర్లు వర్సిత, లిఖిత, కుమారుడు అవనాష్ ఉన్నారు. మెట్టు సమీపంలో పెట్రోల్ బంకు, పౌల్ట్రీ ఫారాలు ఉండంతో వారికి విద్యుత్ అవసరం కోసం అదే సమయంలో జనరేటర్ ఆన్ చేస్తే విద్యుత్ సబ్ స్టేషన్‌కు విద్యుత్ రివర్స్ వచ్చి ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కొద్ది నెలల క్రితం పెద్దమసాన్ పల్లి గ్రామ శివారులోని నూతన ట్రాన్స్‌ఫార్మర్ మార్చుతుండగా లేబర్ విద్యుత్ షాక్ గురై ప్రమాదంలో మరణించిన సంఘటన మరువక ముందే మరోవ్యక్తి ప్రమాదా నికి గురై మరణం అంచులకు వెళ్లడం చాలా బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

శివాజీపై దాడి హేయమైన చర్య



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

ఆరెకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టిపల్లి పై దాడి చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కొండపాక మండలంలోని వెలికట్ట అడ్డ రోడ్డు వద్ద కుల సంఘం అధ్యక్షులు మన్నెం భూపతి రావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల సంఘం కోసం నిరంతరం పాటు పడుతున్న సంఘం అధ్యక్షుడు పై దాడి హేయమైన చర్య అని దాడిని జిల్లా శాఖ తరపున పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేని యెడల నిరసన కార్యక్రమాలు కొనసాగుతునే ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో రవీంద్ర నగర్ సర్పంచ్ లింగా రావు, సంఘం జిల్లా నాయకులు వెంకట రమణ, బూరుగుల సురేందర్ రావు, వీరయ్య, పుర్షోతం, రాశుల నరేందర్ , రాజేశ్వర్ రావు,సంపత్, ముత్యం రావు తదితరులు పాల్గొన్నారు.

వైన్స్ వద్ద మహిళ మృతి



నవ తెలంగాణ మెదక్ టౌన్ : మెదక్ బస్టాండ్ సమీపంలోని వైన్స్ వద్ద మృతి చెందిన సంఘటన సోమవారం ఉదయం జరిగింది. కుటుంబ సభ్యులు చామల జ్యోతి భర్త విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ఏడు సంవత్సరాల క్రితం నర్సాపూర్ గ్రామానికి చెందిన గూని సుశీల (56) భర్త చనిపోవడంతో తాగుడుకు బానిసైంది. ఆదివారం మెదక్ పట్టణానికి వచ్చి దారువాల వైన్స్ దగ్గర తాగి అక్కడే పడి మృతి చెందింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి శవాన్ని మెదక్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మాలో విభేదాలు లేవు

- ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధికి పాటుపడాలి
- లక్షల ఓట్ల మెజారిటీతో గెలిపించుకుంటాం
- బీఆర్ఎస్ అధ్యక్షులు దాసరి నరేష్‌ముదిరాజ్



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజక వర్గంలో పార్టీ నాయకుల మధ్య ఎలాంటి విభేదాలకు తావులేకుండా అందరం కలిసి మెలసి ఉంటున్నట్టు అందరం కలిసి పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్నట్టు కూచారం గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి నరేష్‌ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం రోజు మండల కేంద్రంలో జరిగిన పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పార్టీ ఆవిర్భావం నుండి పనిచేస్తున్న ఉద్యమకారులకు సమాచారం లేకుండా అవమానపరుస్తున్నట్టు సమావేశంలోనే నాయకుల ముందు గొడవలకు దిగిన సంఘటన విదితమే, దాంతో గ్రామ కమిటీకి చెందిన నాయకులు మాట్లాడుతూ పార్టీ సమావేశాలు, కార్యక్రమాలపై ప్రతి ఒక్కరికి సమాచారం ఇస్తున్నట్టు తెలిపారు. విబేదాలుంటే పార్టీ ముఖ్య నాయకులు వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎలక్షన్‌రెడ్డిని కానీ మాట్లాడి సమస్యను పరిషకరించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి నియోజక వర్గం కావడంతో ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని అందరు ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ సారి గజ్వేల్ నియోజక వర్గంలో బీఆర్ఎస౹ పార్టీకి ఎదురులేకుండా కేసీఆర్‌ను లక్షల ఓట్ల మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరేష్‌గౌడ్, శివశంకర్, రమేష్, శ్రీరాములు, శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొట్టాల జన్మదిన వేడుకలు



నవతెలంగాణుతూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాచగిరి లలక్ష్మి నర్సింహ స్వామి దేవాలయ మాజీ చేర్మన్ కొట్టాల యాదగిరి జన్మదిన వేడుకలను సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కాళ్ళాకల్ బంగారమ్మ దేవాలయంలో కూచారం గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి నరేష్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొట్టాల యాదగిరికి శాలువాతో సత్కరించి బారీ కేకును కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరేషంగౌడ్, రాయాయిపల్లి ఉపసర్పంచ్ వెంటేష్, రమేస్, మహేష్, బాను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతిని కలిసిమెలిసి నిర్వహించుకోవాలి

- ఎస్ఐ సందీప్‌రెడ్డి



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ఈ నెలలో జరిగే హనుమాన్ జయంతి వేడుకలను మండలంలో ప్రతి ఒక్కరూ మత సామరస్యాన్ని పాటించి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మనోహరాబాద్ ఎస్ఐ సందీప్‌రెడ్డి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో హిందు ముస్లిం సోదరులతో పీస్ కమిటీ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఎలాంటి అల్లర్లకు తావులేకుండా ప్రతి ఒక్కరు కలిసి మెలసి పండగలను జరుపుకోవాలని సూచించారు. మతసామరస్యాన్ని కాపాడి మండలాలనికి మంచి పేరును తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మండలంలోని హిందు ముస్లిం నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సన్నాహక సభను విజయవంతం చేయాలి

- రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి గుడాల రవీంద్రప్రసాద్




నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17 నుండి చేపట్టిన విద్యుత్ ఉద్యోగుల సన్నాహక సభకు విద్యుత్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి గుడాల రవీంద్రప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం రోజు ఆయన విలేఖరులతో మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల పీఆర్‌సి 2022లో ఇవ్వాల్సి ఉండగా సంవత్సరం గడిచినా ఇప్పటికి ఇవ్వకపోవడంతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు మరియు ఆర్టిజన్స్ కార్మికులు పలు దఫాలుగా యాజమాన్యంతో చర్చలు జరిపినప్పటికి ఫలితం లేకుండా పోయిందన్నారు. దాంతో గత 24న హైదరాబాద్ విద్యుత్ సౌదాలో 35వేల మంది కార్మికులతో ధర్నాను చేపట్టినట్టు తెలిపారు. దాంతో 27న యాజమాణ్యం టీఎస్‌పిఈ జాక్‌ను చర్చలకు పిలిచిందని అయినప్పటికి చర్చలు సఫలం కాకపోవడంతో తిరిగి సమ్మె బాటపట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు. గత 31న నాలుగు డిమాండ్లతో కూడిన పీఆర్‌సిని వెంటనే అమలు చేయాలని, ఆర్టిజన్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని లేదంటే ఈనెల 17 నుండి నిరవదిక సమ్మెకు వెల్లనున్నట్టు టీఎస్ పీఈ జాక్ సమ్మె నోటీసును ఇచ్చినట్టు తెలిపారు. దీనిలో బాగంగా తెలంగాణ వ్యాప్తంగా ఈనెల 3 నుండి 10 రోజులు ఉమ్మడి పది జిల్లాల్లో ఉద్యమ సన్నాహక సమావేశాలను నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ సన్నాహక కార్యక్రమానికి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలి

- సర్పంచ్ నాగభూషణం



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవడంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి కోసం సర్పంచ్ నాగభూషణం ఆటోలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. దాంతో గ్రామీణ ప్రాంతాల నుండి విద్యార్థులు పరీక్షల కేంద్రాలకు వెల్లడానికి బస్సు సౌకర్యాలు లేకపోవడంతో పరీక్షలకు వెల్లె విద్యార్థులు ఇబ్బందులు పడేవారు. దాంతో రంగాయిపల్లి సర్పంచ్ కర్రె నాగభూషణం విద్యార్థుల సౌకర్యం కోసం గ్రామం నుండి పరీక్షా కేంద్రాలనఅ వరకు విద్యార్థులను తీసుకెల్లడంతో పాటు తిరిగి గ్రామానికి చేర్చడానికి ఆటోలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఎలాంటి భయాలకు లోనుకాకుండా పరీక్షలను బాగా రాసి వంద శాతం ఉత్తీర్ణత సాధించి గ్రామాలకు మంచి పేరును తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

రథోత్సవం ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని మంగంపేట గ్రామంలో సీతారామచంద్రస్వామి ఉత్సవాలు అట్టహాసంగా కొనసాగుతు న్నాయి. అందులో భాగంగా సోమవారం పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సీతారామచంద్ర రథోత్సవాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు జిన్నారం వెంకటేశం గౌడ్, మంగంపేట సర్పంచ్ ప్రశాంతి నరేందర్ తదితరులు పాల్గొన్నారు

నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఓ వరం



నవతెలంగాణ-సదాశివపేట

పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని 20వ వార్డు కౌన్సిలర్ ఆకుల శివకుమార్ అన్నారు. స్థానికంగా నివాసం ఉండే కోట సంగమణి అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. కాగా ఆమె వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం నుంచి సీఎం సహాయ నిధి ద్వారా రూ.27,500 మంజూరయ్యాయి. ఇందుకు సంబధించిన చెక్కును రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన చింత ప్రభాకర్ అన్న సహాయ సహకారంతో బాధిత కుటుంబానికి సోమవారం అందజేసినట్టు శివకుమార్ తెలిపారు. అర్హులైన పేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. మంత్రి హరీశ్‌రావు, కార్పొరేషన్ చైర్మెన్ చింత ప్రభాకర్ సహకారంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యకర్తలు మారే పల్లి చిన్న, శివకుమార్, ముంగి మల్లేశం, పరమేష్, రుద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

నూతన పంచాయతీ భవనానికి భూమి పూజ



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని నాగ్సన్‌పల్లిలో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ లక్ష్మి శేఖర్, ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్యతో కలిసి సోమవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువ నాయకులు చింతా సాయినాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ లక్ష్మి మాట్లాడుతూ.. కొత్త పంచాయతీ ఏర్పడిన తర్వాత కొత్త భవన నిర్మాణానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింత ప్రభాకర్ కృషివల్లే నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గడిల సుధీర్ రెడ్డి, సొసైటీ చైర్మెన్ రత్నాకర్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, ఎంపీటీసీ సునీత సుధాకర్, సర్పంచ్లు శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, ఏఈ కృష్ణ,వార్డ్ మెంబర్లు రమేష్, బిక్షపతి, హరీష్, శివ లీల, ఆండాలు స్థానిక నాయకులు దశరథ్, గణేష్, శివకుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.



వీధి కుక్కలతో ఇబ్బందులు

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని పలు కాలనీల్లో వీధి కుక్కలు ప్రజలపై దాడి చేస్తున్నాయని.. దీంతో ప్రజలు భయాందోళనలో కాలం వెళ్లదీస్తున్నారని బీజేపీ సీనియర్ నేత కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లో వీధీ కుక్కల బెడద ఎక్కువగా ఉన్నదని.. నెల రోజుల కిందట మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేశామన్నారు. అయినప్పటికీ ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ప్రజలపై వీధి కుక్కలు దాడి చేస్తే.. దానికి కమిషనరే పూర్తి బాధ్యత వహించాలన్నారు. జిల్లాలోని సదాశివపేట మున్సిపాల్టీలో కుక్కలను బయటికి తరలించారని.. మరి మీరెందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి.. చర్యలు చేపట్టాలని కోరారు.

బీఎస్పీ 48 గంటల నిరసన దీక్షలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

నేటి బీఎస్పీ 48 గంటల నిరసన దీక్షలను జయప్రదం చేయాలని బీఎస్పీ సంగారెడ్డి నియోజకవర్గం అధ్యక్షులు యం.వినోద్ కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని 36 లక్షల మంది నిరుద్యోగుల తరపున ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, గ్రూప్1 మరియు ఇతర పరీక్షలను రద్దు చేయించేలా పోరాటం చేపట్టిన బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ పోరాటానికి మద్దతుగా నేడు సంగారెడ్డి న్యూ బస్టాండ్ మటరాజ్ థియేటర్ పక్కన ఉదయం 10 గంటలకు జిల్లా అధ్యక్షుడు ఏ.నటరాజ్ ఆధ్వర్యంలో జరిగే దీక్షకు జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుండి నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణం నాయిని, ఈశ్వర్ హాజరవుతారని తెలిపారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

అర్హులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

కంది మండల కేంద్రంలో అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, కబ్జాకు గురైన భూములను ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ శరత్‌కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎం.నర్సిములు మాట్లాడుతూ.. కంది మండల కేంద్రంలో 460 సర్వే నెంబర్ నుండి 615 సర్వేనెంబర్ వరకు వందల ఎకరాల ప్రభుత్వ భూమిని పెద్దలు కబ్జాలు చేశారని.. సంబంధిత అధికారులు సర్వే నిర్వహించగా ఆక్రమణకు గురైనట్టు తేలిందన్నారు. అయినప్పటికీ మండలాధికారులు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోకుండా చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం భూమిని స్వాధీనపరుచుకొని ఆ గ్రామంలో ఉన్న నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుజాత, నరసింహులు, సువర్ణ, లక్ష్మి ఆనంద్, పాషా, గౌస్, విక్రం తదితరులు పాల్గొన్నారు.

రూ.1.75 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని అన్నారం, దోమడుగు గ్రామాల్లో సోమవారం రూ.1.75 కోట్ల అంచనా వ్యయాలతో సీసీరోడ్లు, మహిళా సమైక్య భవనం, అండర్ డ్రయినేజీ, మురికి కాలువల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మండల ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం దళితబంధులో భాగంగా పలువురికి టీవీఎస్ ఎక్సెల్ వాహనాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులను అంచెలంచులుగా పూర్తి చేసుకుంటున్నామన్నారు. గ్రామాల్లో సర్పంచులు, వార్డు సభ్యులు గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు అందు బాటులో ఉండాలని సూచించారు. తదనంతరం గుమ్మ డిదల మండల కేంద్రంలో 19 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు మేడిపల్లి మురళి, అభిశెట్టి రాజశేఖర్, చిమ్ముల నరసిం హారెడ్డి, ఉప సర్పంచ్ మొగులయ్య, వార్డు సభ్యులు నాయ కులు గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్‌గౌడ్, తిరుమల వాసు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

పలు తాండాల్లో బి.టి రోడ్లకు శంకుస్థాపనలు



నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట్ మండలంలోని పలు తాండాల్లో నూతనంగా నిర్మిస్తున్న బి.టి రోడ్లకు నారాయణఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి సోమవారం శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించారు. మాణిక్ నాయక్‌తాండా గ్రామ పంచాయతీ పరిధిలోని గడ్డ తాండాకు నూతన ంగా రూ.49 లక్షలతో బీటీ రోడ్డుకు, ఇదుల్ తాండా నాయక్ తాండా గ్రామ పంచాయతీ పరిధిలోని జైరాం తాండాకు రూ.40 లక్షలతో నిర్మిస్తున్న బీ.టీ రోడ్లకు భూమి పూజ చేసి ఎమ్మె ల్యే పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేడు తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నా యన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్ రెడ్డికి ఆయా పంచాయతీల సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఎంపీపీ తనయులు రమేష్ చౌహాన్, మండల పార్టీ అధ్య క్షులు పరమేష్, పార్టీ మండల మాజీ అధ్యక్షులు ప్రభాకర్, ఎంపీటీసీ రాంసింగ్ ,గ్రామ సర్పంచ్ విట్టల్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు రాజు, రమేష్ పాల్గొన్నారు.

ఏప్రిల్ 1 నుంచి 14వరకు అంబేద్కర్-పూలే సందేశ్ బైక్ యాత్ర



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా నిర్వహించాలని.. ఏప్రిల్ 1 నుండి 14వ తేదీ వరకు అంబేద్కర్-పూలే సందేశ్ బైక్ యాత్రలు, ఏప్రిల్ 15 నుంచి 30 వరకు అంబేద్కర్ పూలే జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అతివేల మాణిక్ అన్నారు. నారాయణఖేడ్‌లోని అంబేద్కర్ భవన్‌లో సోమవారం కేవీపీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ... నారాయణఖేడ్, సంగారెడ్డి జహీరాబాద్, అందోల్, పటాన్‌చెరు ప్రాంతాల్లో అంబేద్కర్-పూలే సందేశ్ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఏప్రిల్ 14న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి, ఏప్రిల్ 11న సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే జయంతి, ఏప్రిల్ 5న భారత మొదటి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతులను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలన్నారు. భారత రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ కొందరు వాడు కాదని.. అందరివాడు అని చాటి చెప్పాల్సిన అవసరం ఉన్నదన్నారు. భారత రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా నేటికీ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు, మైనార్టీలు, మహిళలపై దాడులు జరుగుతున్నాయన్నారు. కులవివక్ష, అంటరానితనం, సాంఘిక బహిష్కరణలు, లైంగికదాడులు, హత్యలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని అరికట్టాల్సిన పాలకులు.. పెంచి పోషిస్తున్నారన్నారు. చట్టాలు ఎన్ని ఉన్నా పెత్తందారులకు చుట్టాలుగా మారుతున్నాయన్నారు. భారత రాజ్యాంగాన్ని తొలగించి దాని స్థానంలో మనుధర్మాన్ని తేవాలని పెద్ద ఎత్తున కుట్ర జరుగుతున్నదన్నారు. ఈ విషయాలపై ప్రజల్లో సామాజిక చైతన్య కల్పించేందుకు ఈ యాత్రలు జరుగుతున్నాయన్నారు. ఈ యాత్రలకు దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, ప్రజలందరూ సహాయ సకారులు అందించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు, పొట్టి ప్రవీణ్ కుమార్, శంకర్ సంజయ్ రామ్, సంజీవ్ కుమార్, ప్రశాంత్, అరుణ్ పాల్గొన్నారు.



సీపీఆర్ పై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-జిన్నారం

సీపీఆర్ అండ్ ఏఈడి అంశాలపై ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకోవాలని జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సిపిఆర్ అండ్ ఎఇడి లైఫ్ సేవింగ్ టెక్నిక్ శిక్షణ శిబిరాన్ని ఎంపీడీవో రాములు, డాక్టర్ తారక్ కోమల్ శివతేజలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అనేకమంది హార్ట్ ఎటాక్ లాంటి సమస్యలతో మృతి చెందుతున్నారన్నారు. కాబట్టి సిపిఆర్ అండ్ ఏఈడి అంశాలపై సాధారణ ప్రజానీకానికి పూర్తి స్థాయిలో అవగాహనను పెంపొందించేందుకు వైద్య సిబ్బందితోపాటు అన్ని విభాగాల వారు తమ వంతు పాత్రను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సిపిఆర్ అండ్ ఏ ఈ డి ప్రయోగాత్మకంగా ఈ శిక్షణా శిబిరానికి హాజరైన వారందరికీ వివరిస్తూ ప్రదర్శించారు. సంగమేశ్వర్, గోవర్ధన్, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీల సెక్రటరీలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు



కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట మండలంలోని బాచేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటివెలుగు క్యాంపు శిబిరాన్ని కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి సోమవారం ప్రారంభించారు. కంటి పరీక్ష నిర్వహించ విధానాన్ని పరిశీలించి.. మొదట కంటి పరీక్షలు చేయించుకున్నారు. తర్వాత కంటి పరీక్షలు నిర్వహించిన వారికి జెడ్పీటీసీ చేతుల మీదుగా కండ్ల అద్దాలను పంపించేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లా డుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు అధ్యక్షులు దుర్గారెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ సంగారెడ్డి, సర్పంచ్ పద్మ బాపూజీ, క్యాంపు మెడికల్ ఆఫీసర్ అశోక్ సిహెచ్ఓ ఏక్‌నాథం, మండల హెల్త్ సూపర్‌వైజర్ మాణిక్యం, ఆర్థమాట్రిస్ట్ ఫయాజ్, ఉపసర్పంచ్ సాయిలు, వార్డుమెంబర్ భాగయ్య, బీఆర్ఎస్ జిల్లా మైనారిటీ సీనియర్ నాయకులు ఎండి ఇస్మాయిల్ పటేల్, పంచాయతీ సెక్రటరీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మొదటి రోజున పది పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ-పుల్కల్

సోమవారం ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని ఆయా సెంటర్లలో మొదటిరోజున ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాధికారి అంజయ్య తెలిపారు. పుల్కల్ మండలంలో 375 మందికి గాను 373 మంది పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే చౌటకూర్ మండలంలో 283 మంది విద్యార్థులకు గాను 283 మంది హాజరయ్యారన్నారు. ఉమ్మడి మండలంలో కేవలం ఇద్దరు మాత్రమే గైర్హాజరయ్యారన్నారు.